# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలవాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar



www.samastaprakshalanam.com

రిపోర్టర్లు కావలెను

'సమస్త ప్రక్షాళనం' తెలుగు దిన పత్రికలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను.

9959479375, 9398191920



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 58 మంగళవారం 20-01-2026 పేజీలు : 12 వెల : 2/-


# మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణం పునఃప్రారంభం





**కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలు సమ్మక్క సారలమ్మలకు పూజలు చేసిన ముఖ్యమంత్రి :** మేడారంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు. ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడేలా అత్యద్భుతంగా పునర్నిర్మాణం చేసిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు పాల్గొన్నారు.

- ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి
- ఆలయంలో నూతనంగా నిర్మించిన గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆలయం చుట్టూ ఆకట్టుకుంటున్న గిరిజన శిల్పాలు
- మేడారంలో ఆధునికీకరించిన గద్దెలను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పైలాన్ ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రారంభోత్సవంలో సీఎం :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి పొందిన మేడారం మహా జాతరను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివారం రాత్రి మేడారంలో బస చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. పునర్నిర్మాణం చేసిన ఆలయంలో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని ప్రారంభించారు. తొలుత అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**అట్టహాసంగా మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణం పునఃప్రారంభం**

**రాతిశిలలతో అభివృద్ధి :** ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం దిద్దుకుంది. చారిత్రక కట్టడాల తరహాలో అద్భుత కట్టడం ఆవిష్కృతమైంది. సమ్మక్క-సారలమ్మ మహాజాతర నిర్మాణ పనులు చరిత్రలోనే ఓ మైలు రాయిగా నిలిచిపోయేలా సర్కార్ చేపట్టింది. రాతిశిలలతో అభివృద్ధి పనులకు

మిగతా 2లో

## ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి: ఎన్నార్టీలకు చంద్రబాబు పిలుపు

- జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరాతో సీఎం చంద్రబాబు భేటీ
- ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎన్నార్టీలు ఎదగాలని పిలుపు
- ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- విదేశీ విద్య అభ్యసించేవారికి ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇప్పిస్తామని హామీ
- ఏపీకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని వెల్లడి

2



- భారత్‌కు చేరుకున్న యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్
- విమానాశ్రయానికి వెళ్లి స్వయంగా స్వాగతించిన ప్రధాని మోదీ
- భారతీయ సంప్రదాయ ఉయ్యాలతో పాటు ప్రత్యేక కానుకల బహూకరణ
- "నా సోదరుడు" అంటూ సోషల్ మీడియాలో ప్రధాని మోదీ పోస్ట్
- ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు

## యూఏఈ అధ్యక్షుడికి అపురూపమైన కానుకలు ఇచ్చిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి, ఢిల్లీ విమానాశ్రయానికి స్వయంగా వెళ్లి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది.
ఈ సందర్భంగా లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో యూఏఈ అధ్యక్షుడికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని మోదీ భారతీయ సంస్కృతి, నైపుణ్యానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేక కానుకలను అందజేశారు. గుజరాతీ కుటుంబాల్లో తరతరాలుగా బంధాలకు కేంద్రంగా ఉండే, చేతితో చెక్కిన అందమైన చెక్క

మిగతా 2లో



2లో

## ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ, ఆజ్యం పోయకూడదు : పోలండ్ ఉపప్రధానికి జైశంకర్ చురక

- గత ఏడాది పాకిస్థాన్ వెళ్లి కశ్మీర్‌పై ఉమ్మడి ప్రకటన చేసిన పోలండ్ ఉప ప్రధాని
- ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని జైశంకర్ విమర్శ
- ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని పిలుపు

## నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది?: హరీశ్ రావు



2లో

- ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా? అన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై మౌనం వహిస్తున్నారని విమర్శ
- జర్నలిస్టులు, బీఆర్ఎస్ నేతలపై మాత్రం సిట్ లు వేస్తున్నారని మండిపాటు

## ఆర్ఎస్ఎస్, బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయ్ : రాహుల్ గాంధీ



- కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్ లీలావతికి ప్రదానం

**న్యూఢిల్లీ :** ఆర్ఎస్ఎస్ , బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణలు చేశాయన్నారు. వికేంద్రీకృత అధికారంపై కాంగ్రెస్ నమ్మకానికి అది ఉదాహరణ అని తెలిపారు. కేరళ కొచ్చిలో మహాపంచాయత్

మిగతా 4లో



## 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన..

- కీరవాణిని అభినందించిన బండి సంజయ్
- వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్ ప్రత్యేక ప్రదర్శన
- సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి
- దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం
- కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ

2లో

## బీజేపీ కొత్త బాస్ ఆయనే- ఏకగ్రీవంగా నితిన్ నబిన్ ఎన్నిక!



2లో

## కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం



2లో



2లో

## హైవేకు 500మీటర్ల పరిధిలో మద్యం షాపులపై సుప్రీం కీలక ఆదేశాలు

- రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే
- రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు

## మహిళతో రాసలీలలు... తీవ్ర వివాదంలో కర్ణాటక డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు



2

# ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి: ఎన్నార్టీలకు చంద్రబాబు పిలుపు

**అమరావతి :** ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన తెలుగు ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, అప్పుడే తెలుగు జాతి సంపూర్ణంగా అభివృద్ధి చెందినట్లు తాను భావిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. దావోస్ పర్యటనలో భాగంగా తొలిరోజు జ్యూరిచ్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 20 దేశాల నుంచి కుటుంబాలతో సహా హాజరైన ప్రవాసాంధ్రులతో ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారికి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు దావోస్‌కు వస్తే భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడి వాతావరణం చూస్తుంటే విజయవాడలోనో, తిరుపతిలోనో ఉన్నట్లు అనిపిస్తోంది. ఇది ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అని అన్నారు. ప్రపంచంలోని 195 దేశాల్లో తెలుగువారు ఉన్నారని, 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

**ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్**

ప్రవాసాంధ్రులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఒకరు ఉద్యోగం చేస్తూ మరొకరు వ్యాపారం ప్రారంభించండి.

'ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనేది మన విధానం. ఏపీలో వ్యాపారాలకు అపార అవకాశాలున్నాయి" అని సూచించారు. ఎన్నార్టీలను ప్రోత్సహించేందుకు రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అవసరమైన మార్గనిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు.

"గతంలో నేను విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది విమర్శించారు. కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అని ధీమా వ్యక్తం చేశారు. లోకేశ్, రామ్మోహన్ నాయుడు వంటి యువతకు ప్రభుత్వంలో, పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**ఏపీకి పెట్టుబడుల వెల్లువ**

రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడంపై మాట్లాడుతూ, "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడం సాధ్యమా అని చాలామంది ఆందోళన చెందారు. కానీ కేవలం 18 నెలల కాలంలోనే రాష్ట్ర బ్రాండ్‌ను పునరుద్ధరించాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ముందుకు వెళ్తున్నాం" అని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్ (రూ. 1 లక్ష కోట్లు), ఏఎం గ్రీన్ (10 బిలియన్ డాలర్లు) వంటి భారీ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. "ప్రస్తుతం రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నాం. ఇది పూర్తయితే 20 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని చెప్పారు.

**టెక్నాలజీతో సరికొత్త భవిష్యత్తు**

భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చంద్రబాబు తెలిపారు. "లిచెన్‌స్టైన్ లాంటి చిన్న దేశం టెక్నాలజీతోనే సంపన్న దేశంగా మారింది. అందుకే మనం కూడా క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలను ప్రోత్సహిస్తున్నాం" అని అన్నారు. డ్రోన్ల ద్వారా వ్యవసాయ, వైద్య రంగాల్లో సేవలు అందిస్తామని, డ్రోన్ ఆపరేషన్లకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

**విదేశీ విద్యకు ప్రభుత్వ గ్యారెంటీ**

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల్లో చదువుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీతో 4 శాతం వడ్డీకే రుణాలు ఇప్పిస్తాం. చదువుకోవాలనుకునే ప్రతి ఒక్కరినీ చదివించడం మా బాధ్యత" అని ప్రకటించారు. తిరుపతిలో ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ భాగస్వామ్యంతో 'ఏపీ ఫస్ట్' పేరుతో అత్యాధునిక పరిశోధన కేంద్రాన్ని స్థాపిస్తున్నట్లు వెల్లడించారు.

**జ్యూరిచ్‌లో తెలుగు పండుగ వాతావరణం**

ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. 20 ఐరోపా దేశాల నుంచి తరలివచ్చిన తెలుగు కుటుంబాలు ఉల్లాసంగా పాల్గొన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీలు అందించిన సహకారాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అనంతరం తెలుగు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, త్వరలో జరగనున్న గోదావరి పుష్కరాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఏపీ ఎన్నార్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ, ఆజ్యం పోయకూడదు: పోలండ్ ఉపప్రధానికి జైశంకర్ చురక

భారత్‌తో స్నేహ సంబంధాలు కోరుకునే దేశాలు ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది పాకిస్థాన్ పర్యటన సందర్భంగా రాడోస్లావ్ జమ్ము కశ్మీర్‌పై స్పందిస్తూ, కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని పాక్ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జైశంకర్ స్పందిస్తూ, ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని, కాబట్టి తమ దేశంతో స్నేహం కోరుకునే వారు ఉగ్రవాదంపై మెతక వైఖరిని ప్రదర్శించవద్దని కోరారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాడోస్లావ్‌కు తెలుసని అన్నారు. సరిహద్దు ఉగ్రవాదానికి ఎవరూ ఆజ్యం పోయకూడదని జైశంకర్ హితవు పలికారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్-పోలండ్ మధ్య సంబంధాలు స్థిరంగా కొనసాగుతున్నాయని, వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# హైవేకు 500మీటర్ల పరిధిలో మద్యం షాపులపై సుప్రీం కీలక ఆదేశాలు

జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో మద్యం షాపుల తొలగింపుపై సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపైన ఉన్న వైన్ షాపులను తొలగించడం లేదా తరలించాలంటూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది.

**రోడ్డు ప్రమాద మరణాలపై సుప్రీం ఆందోళన**

హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని చెప్పిన సుప్రీం, కానీ తీర్పుపై సమగ్ర అధ్యయనం అవసరమని అభిప్రాయపడింది. రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు, నిజానికి చాలా మరణాలు జరిగాయని పేర్కొంది. మద్యం మత్తులో వాహనం నడపడం పెను ప్రమాదానికి దారి తీస్తుందని చెప్పింది. భవిష్యత్తులో మద్యం విధానాన్ని రూపొందించే క్రమంలో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. 2025 నవంబర్ 24న రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రామ్ స్వరూప్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

**ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయన్న సుప్రీం**

ఈ సమస్య చాలా సున్నితమైనదని, పరిష్కారం కోసం కొన్ని విధానపర నిర్ణయాలను అమలు చేయాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు పేర్కొంది. మద్యం వినియోగం, హైవేలపై ప్రమాదాలతో ముడిపడి ఉన్న మరణాలు ఒక ప్రధాన ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయని ధర్మాసనం అభిప్రాయపడింది. దీని పరిష్కారానికి సమగ్ర విధానపర నిర్ణయం అవసరమని చెప్పింది.

**రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే**

మరోవైపు హైకోర్టు ఉత్తర్వును అమలు చేయడానికి అనుమతిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు.

ఏ పక్షానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండానే ఈ ఉత్తర్వును జారీ చేశారని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఈ క్రమంలోనే రాజస్థాన్ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనేక నగరాలు, పట్టణాలు జాతీయ లేదా రాష్ట్ర రహదారులపై మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. 500 మీటర్ల నియమాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల పెద్ద పట్టణ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తొలగిపోతాయని కోర్టుకు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఎలాంటి మద్యం దుకాణాలు ఉండకూడదని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించిందని గుర్తు చేశారు.

అయితే ఈ రహదారులు నగరాలు, పట్టణాల గుండా వెళ్లే చోట ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిధిలో మద్యం దుకాణాలపై అలాంటి నిషేధం ఉండదని ఆ ఉత్తర్వులపై తర్వాత స్పష్టత ఇచ్చారని వివరించారు. ఈ ఉత్తర్వు అమలులో ఆచరణాత్మక ఇబ్బందులను లెవనెత్తిన ఆయన, దానిని నిలిపివేయాలని పిటిషన్‌కు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెండు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.

**రెండు నెలల్లో తొలగించాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలు**

అంతకుముందు హైవేలను లిక్కర్ ఫ్రెండ్లీ కారిడార్‌లుగా మార్చారంటూ రాజస్థాన్ ప్రభుత్వాన్ని హైకోర్టు విమర్శించింది. రోడ్డు ప్రమాద మరణాలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 1,102 మద్యం దుకాణాలను తొలగించడం లేదా మరో చోటుకు తరలించాలని ఆదేశించింది. మున్సిపల్, స్థానిక సంస్థలు లేదా చట్టబద్ధమైన అభివృద్ధి సంస్థల పరిధిలోకి వచ్చినా రాకపోయినా, రెండు నెలల్లోగా తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పింది. ఇంకా ప్రయాణికులకు కనిపించే విధంగా రహదారులపై మద్యం అమ్మకాలను ప్రోత్సహించే ఎలాంటి సైన్‌బోర్డులు, హోర్డింగ్‌లు లేదా ప్రకటనలు ఉండకూడదని స్పష్టం చేసింది.

# కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం.

ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకే కొత్త పార్టీ అవసరమని కవిత బలంగా వాదిస్తున్నారు. తన సారథ్యంలోని 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీలు, బీసీలు, యువత తనతో కలిసి రావాలని, తన 'తెలంగాణ సెక్యులర్ పార్టీ'కి మద్దతివ్వాలని పిలుపునిస్తున్నారు. గతంలో ఏపీలో వైఎస్ జగన్‌కు, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు కవితతో జతకట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు కవిత క్షేత్రస్థాయి సన్నాహాలు, మరోవైపు పీకే వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో త్వరలోనే కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త రాజకీయ ప్రయోగం తెలంగాణలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# బీజేపీ కొత్త బాస్ ఆయనే- ఏకగ్రీవంగా నితిన్ నబిన్ ఎన్నిక!

- కమల దళపతిగా యువ నాయకుడు
- జేపీ నడ్డా వారసుడిగా బాధ్యతలు
- 37 సెట్ల నామినేషన్లు అన్నీ ఆయనకే
- అధికారిక ప్రకటన చేసిన ఎన్నికల అధికారి కె.లక్ష్మణ్

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికవనున్నారు. అధ్యక్షుడి పదవి కోసం నితిన్ నబీన్ తరఫున 37 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ప్రకటించారు. దిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు జీ నడ్డా నితిన్ తరఫున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, కిరణ్ రిజిజు, పలువురు బీజేపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత నితిన్ నబీన్‌కు మద్దతుగా బీజేపీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, అన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు లేఖలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పార్లమెంటరీ బోర్డు తరఫున కూడా నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్ అందించారు. మొత్తం 37 నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ ప్రకటించారు. ఉపసంహరణకు గడువు ఉన్నందున నితిన్ ఎన్నికను మంగళవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం నితిన్ నబీన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు.

**37 సెట్ల నామినేషన్లు అన్నీ ఆయనకే**

బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం (జనవరి 19) మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఈ సమయంలో మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు కాగా అన్నీ నితిన్ నబిన్‌కు మద్దతు ఇచ్చారు.

**ఎన్నికల ప్రక్రియ సాగిందిలా**

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ముందుగా రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావాలి. దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కనీసం 50 శాతం చోట్ల రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక జరగాలి. ఇప్పటికే 30 రాష్ట్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక పూర్తయింది. ఇది అవసరమైన కోరం కంటే చాలా ఎక్కువ. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇచ్చారు. సోమవారం నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా ముగించారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి?**

బీజేపీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 ప్రకారం ఈ ఎన్నిక జరిగింది. ఆర్టికల్ 19 ప్రకారం, పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఎలక్టోరల్ కాలేజీ ద్వారా జరుగుతుంది. ఇందులో జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓటర్లుగా ఉంటారు. ఆర్టికల్ 21 ప్రకారం అర్హులైన ఏ సభ్యుడైనా వరుసగా రెండు పర్యాయాలు (ఒక్కోటి 3 ఏళ్లు) అధ్యక్షుడిగా కొనసాగవచ్చు. అధ్యక్ష పదవికి పోటీ చేసే వ్యక్తి కనీసం 4 పర్యాయాలు క్రియాశీలక సభ్యుడిగా ఉండాలి. మొత్తంగా 15 ఏళ్ల పాటు పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలి. ఎలక్టోరల్ కాలేజీలోని ఏవైనా 20 మంది సభ్యులు ఉమ్మడిగా ఒక పేరును ప్రతిపాదించవచ్చు. నితిన్ నబిన్ విషయంలో ఏకంగా 37 సెట్ల నామినేషన్లు రావడం విశేషం.

# 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన..

**హైదరాబాద్ :** ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు.

ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణం

# పునఃప్రారంభం



ప్రాణం పోయగా, 4 వేల టన్నుల గ్రానైట్‌పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసేలా 7 వేల చిత్రాలను హృద్యంగా చిత్రీకరించారు. సెప్టెంబర్ 23న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా మూడు నెలల వ్యవధిలోనే పనులను పూర్తి చేశారు. సమ్మక్క సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను కళ్లకు కట్టినట్టుగా నిర్మాణాలు చేపట్టారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ చరిత్రను కళ్లకు కట్టే విధంగా వందల ఏళ్లు చెక్కు చెదరకుండా పనులు పూర్తి చేశారు.

**గోడలపై కోయ వంశీయుల చరిత్ర :** గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకార నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం, వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలు చెక్కారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు అబ్బురపరుస్తున్నాయి. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల చిత్రాలను ఏర్పాటు చేశారు.

# యూఏఈ అధ్యక్షుడికి అపురూపమైన కానుకలు ఇచ్చిన ప్రధాని మోదీ

ఉయ్యాల (ఝూలా)ను బహుకరించారు. యూఏఈ 2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన నేపథ్యంలో ఈ కానుకకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో పాటు, కశ్మీర్‌కు చెందిన సుప్రసిద్ధ పష్మీనా శాలువాను తెలంగాణలో తయారైన వెండి పెట్టెలో పెట్టి అందజేశారు.

"నా సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. బలమైన భారత్-యూఏఈ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన తెలియజేస్తోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. యూఏఈ అధ్యక్షుడి తల్లి షేఖా ఫాతిమాకు కూడా పష్మీనా శాలువాతో పాటు, వెండి పెట్టెలో కశ్మీరీ కుంకుమపువ్వును బహూకరించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ పర్యటన ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించనున్నారు. గత దశాబ్ద కాలంలో యూఏఈ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించడం ఇది ఐదోసారి కావడం గమనార్హం.

# నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది?: హరీశ్ రావు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై పోలీసులు మౌనం పాటించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. చట్టం అందరికీ సమానమని చెబుతూ నీతులు చెప్పే డీజీపీ శివధర్‌రెడ్డి ఖాకీ బుక్ ఇప్పుడు ఎక్కడికెళ్లిందని ఎద్దేవా చేశారు. "ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలంపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన ఏఐసీసీ నేత, ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కాంట్రాక్టర్లను రూ.8 కోట్లు ఇవ్వాలని బెదిరించాడని ఆరోపించారు. ఈ వ్యవహారంలో స్వయంగా బాధిత కాంట్రాక్టరే ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ కేసులో సిట్ ఎందుకు వేయలేదని నిలదీశారు. జర్నలిస్టులు, బీఆర్ఎస్ నేతలపై మాత్రం సిట్‌లు, కమిషన్లు వేస్తారని, కాంగ్రెస్ నేతల విషయంలో ఎందుకు నిబంధనలు మారతాయని హరీశ్‌రావు మండిపడ్డారు.

జర్నలిస్టుల కేసులో సిట్ ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డికి తెలియదని చెబుతున్నారని, అదే నిజమైతే ఆయన ముఖ్యమంత్రిగా పూర్తిగా విఫలమైనట్టే అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర పరిపాలన బాధ్యత వహించే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్టాన్ని రాజకీయాల కోసం వాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు.

# మహిళతో రాసలీలలు... తీవ్ర వివాదంలో కర్ణాటక డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు

- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు రాసలీలల వీడియోలు వైరల్
- ఆఫీసులోనే మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు
- అవి మార్ఫింగ్ వీడియోలని ఖండించిన డీజీపీ
- ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సీఎం సిద్దరామయ్య
- గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ డీజీపీపై ఆరోపణలు

**కర్ణాటక :** కర్ణాటకలో డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఓ మహిళతో రాసలీలల వీడియోలు పెను దుమారం రేపుతున్నాయి. తన కార్యాలయంలోనే ఓ మహిళతో అభ్యంతరకర రీతిలో ప్రవర్తించినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను రామచంద్రరావు ఖండించారు. అవన్నీ మార్ఫింగ్ చేసిన వీడియోలని స్పష్టం చేశారు. గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ రామచంద్రరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అరెస్టయిన నటి రన్యా రావుకు ఈయన సవతి తండ్రి. ఈ కేసు నేపథ్యంలో 2025 మార్చిలో ప్రభుత్వం ఆయన్ను నిర్బంధ సెలవుపై పంపించి, ఇటీవలే తిరిగి విధుల్లోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డీజీపీగా పనిచేస్తున్నారు. కాగా, ఈ వీడియోల వ్యవహారంపై న్యాయవాదిని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటానని రామచంద్రరావు మీడియాకు తెలిపారు. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ వీడియోల్లో డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు యూనిఫాంలో ఉండగానే తన అధికారిక ఛాంబర్‌లో ఓ మహిళతో సన్నిహితంగా, అశ్లీల ప్రవర్తనతో కూడిన దృశ్యాలు ఉన్నాయి. ఒక క్లిప్‌లో ఆయన మహిళను ముద్దుపెట్టుకుంటుండగా, మరో వీడియోలో సూట్‌లో ఉండగా భారత జాతీయ పతాకం, పోలీసు శాఖ చిహ్నం ముందు ఇలాంటి ప్రవర్తనే కనబరిచారు. ఈ వీడియోల్లో మహిళ ముఖాన్ని బ్లర్ చేసి, నేపథ్య సంగీతం జోడించి సర్క్యులేట్ చేశారు. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు రామచంద్రరావు సోమవారం హోంమంత్రి జి. పరమేశ్వర కార్యాలయానికి వెళ్లారు. అయితే, ఆయనతో భేటీకి మంత్రి నిరాకరించినట్లు సమాచారం. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని హోం శాఖను ఆదేశించారని తెలిసింది.

ఈ వీడియోలను ఏడాది క్రితమే చిత్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, వీటిని ఇప్పుడు ఎందుకు విడుదల చేశారనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై మాజీ హోంమంత్రి ఆరగ జ్ఞానేంద్ర స్పందిస్తూ.. సీనియర్ అధికారి ఈ స్థాయికి దిగజారడం సిగ్గుచేటని, ఆయన పోలీసు శాఖను అవమానించారని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎడిటోరియల్

# చొరబాట్ల సమస్యకు బాధ్యులెవరు?

ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ పార్టీలు తాము విజయం సాధిస్తే ఏయే ప్రణాళికలు అమలు చేస్తామో హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నించడం సర్వసాధారణ విషయం. కానీ కొందరు ప్రజల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టడానికి, ఆ విధంగా ఓట్లను కొల్లగొట్టడానికి తాపత్రయ పడుతుంటారు. ఏదో ఒక సాకుతో ప్రత్యర్థులపై ప్రజల్లో అపనమ్మకం కలిగించి కుట్రలు పన్నడం కొన్ని పార్టీల్లో ఇటీవల కొత్త వరవడి కనిపిస్తోంది. మతపరమైన అజెండాలను ముందుకు తీసుకెళ్తూ తమ పార్టీని బలోపేతం చేస్తూ అధికారం చేజిక్కించుకోవడానికి చేసే ప్రయత్నాలు కమలనాథులకు కొత్తేమీ కావు. ఇటువంటి వ్యూహాలను రూపొందించడంలో మొదటి నుంచీ వారు పరిపూర్ణత సాధిస్తూ విజయ పతాకాన్ని ఎగుర వేస్తున్నారు. కొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ప్రధాని మోడీ ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు.ూశ్రీంశీ =ముం - పడగ విప్పిన జాత్యహంకారంూాంజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ వార్తాపత్రికా చందా ఎన్నికల ప్రచార సేవలు హైదరాబాద్ సిటీ గైడ్ తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు వార్తాపత్రికా కంటెంట్ జాతీయ వార్తలు టెక్ ట్రెండ్స్ గిరిజన కళాకృతులు తెలంగాణ సంస్కృతి ఉత్సవాలు 2047 నాటికి దేశం అభివృద్ధి సాధించాలంటే బెంగాల్ భవిష్య విజన్‌తోనే ముడిపడి ఉందని, బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రధాని మోడీ తీవ్రంగా విమర్శలు ఎక్కుపెట్టారు. చొరబాట్ల కారణంగానే మాల్డా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ధ్వజమెత్తారు. అంతేకాదు చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో అనేక చోట్ల జనాభా వర్గీకరణలో మార్పు వచ్చిందని తేల్చిచెప్పారు. మొత్తం మీద ఆ రాష్ట్రం బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారికి స్వర్గధామంగా మారిందని చిత్రీకరిస్తున్నారు. ఈ వలసలకు అనేక కారణాలు, ముఖ్యంగా ఆర్థిక అవసరాలే అని అందరికీ తెలిసిందే. సరిహద్దుల్లోని వలసలను అరికట్టే బాధ్యత రాష్ట్రానిదా, కేంద్రానిదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. దేశ సరిహద్దులను రక్షించే భారీ వ్యవస్థకు అత్యున్నత స్థానంలో ప్రధాన మంత్రి ఉంటారు. మరిన్ని కనుగొనండి ఈ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ ఫీచర్స్ విభాగం వీడియో న్యూస్ రాష్ట్ర వార్తలు ఆన్‌లైన్ వార్తలు వార్తాపత్రికా కంటెంట్ లైఫ్ స్టైల్ సినిమా వార్తలు క్రీడా ఈవెంట్ టిక్కెట్లు సంపాదకీయ విశ్లేషణూశ్రీంశీ =ముం - ఆదివాసీల సంస్కృతికి నిలువుటద్దం నాగోబా జాతర ఇందులో రాష్ట్ర నాయకత్వం పాత్ర చాలా స్వల్పం. అయినా చొరబాట్లను అరికట్టడం పూర్తి బాధ్యత పశ్చిమబెంగాల్ తృణమూల్ ప్రభుత్వానికే అన్నట్టు వాస్తవాలకు భిన్నంగా ప్రధాని మోడీ పదేపదే ఊదరగొడుతుండటం విచిత్రం. బంగ్లాదేశ్ సరిహద్దుతో ఉన్న మనదేశ సరిహద్దును రక్షించే బాధ్యత బిఎస్ఎఫ్ బలగాలదే. ఆ బలగాలకు ఆదేశాలు జారీ చేయాల్సింది కేంద్ర హోం మంత్రిత్వశాఖ. ప్రధాని మార్గదర్శకాలను అనుసరించి కేంద్ర హోం మంత్రిత్వశాఖ బిఎస్ఎఫ్ బలగాలపై అజమాయిషీ చేస్తుంది. ఇంత నెట్‌వర్క్ అల్లుకుని ఉన్నప్పుడు సరిహద్దుల్లో చొరబాట్ల నివారణలో వైఫల్యాలు ఎవరికి వర్తిస్తాయో వేరే చెప్పనక్కరలేదు. ప్రధాని మోడీ చొరబాట్ల గురించి చేస్తున్న వాదనలు, వ్యాఖ్యలు విశ్వసనీయత కలిగి ఉండాలంటే, ముందుగా చొరబాట్లను అడ్డుకుని, అక్రమ చొరబాటుదార్లను గుర్తించి, చట్టపరంగా శిక్షించడం, లేదా వారిని వెనక్కు పంపించడం ఇవన్నీ ప్రధాని యంత్రాంగమే చేయాల్సి ఉందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. అలా చర్యలు చేపడితే ఎవరూ అడ్డు చెప్పరు కూడా. అంతే తప్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం వల్ల ప్రయోజనం ఏమిటి? కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని ఎన్నికల ప్రచారంలో ఒక బూటకంగా మోడీ వర్గం వాడుకుంటున్నారని విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి.

# రూపాయి పతనం..సామాన్యుడికి కష్టకాలం




రూపాయి విలువ భారీగా పతనమైంది. అమెరికన్ డాలర్‌తో పోల్చిచూస్తే రూపాయి విలువ చరిత్రాత్మకంగా అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి విలువ తొలిసారిగా అమెరికన్ డాలర్‌కు ప్రతిగా 91 రూపాయల మార్కులు దాటి ముందుకు వెళ్ళింది. డాలర్‌తో పోల్చి చూస్తే రూపాయి విలువ తొలిసారి 91.075 వద్ద ట్రేడ్ అయింది. దీంతో మొదటిసారి రూపాయి విలువ ఒక అమెరికన్ డాలర్‌కు 91 మార్కును టచ్ చేసింది. అయితే గడచిన పది ట్రేడింగ్ సెషన్లలో గమనించినట్లయితే రూపాయి విలువ 90 నుంచి 91 పడిపోయినట్లు గమనించవచ్చు. అంతర్జాతీయ విపణిలో భారతీయ కరెన్సీ విలువ రోజురోజుకూ పడిపోతుంది. గత వారం కూడా భారీగా పడిపోయినా ఆఖరులో పుంజుకోగా, ఇప్పుడు మళ్లీ ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. విదేశీ పెట్టుబడిదారులు భారతీయ స్టాక్స్, బాండ్స్ విక్రయిస్తుండటం, అమెరికాతో ట్రేడ్ డీల్ ఒక కొలిక్కిరాకపోవడం వంటివి కారణంగా కనిపిస్తున్నాయి. వాణిజ్య లోటు పెరగడం అంటే భారత్ ఎక్కువగా ఎగుమతులు చేసే దాని కంటే దిగుమతులే ఎక్కువగా ఉంటాయి. %ూశ్రీంశీ =ఋుం% - సర్వం కేంద్ర ప్రభుత్వ ఇష్టారాజ్యం %ూాంజవతీఅంవఎవత్% ఇది డాలర్ డిమాండ్ పెంచి రూపాయిపై ఒత్తిడిని పెంచుతోంది. రూపాయి పతనం అవుతుంటే మనకు దిగుమతులు మరింత ఖరీదైనవిగా మారతాయి. తద్వారా ధరలు పెరుగుతాయి. ఇది సామాన్యుడిపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత కరెన్సీ రూపాయి అమెరికన్ డాలరుతో పోలిస్తే భారీగా పడిపోతోంది. గత కొంత కాలంగా తగ్గుతూనే ఉన్న మన మారకం విలువ మరింత క్షీణించింది. ఈ క్రమంలోనే రూ. 90.70 మార్కు దాటి సరికొత్త జీవన కాల కనిష్ఠ స్థాయిని తాకింది. గత వారం కూడా ఒక దశలో 90.50 మార్కు దాటి గురు, శుక్రవారాల్లో కాస్త పుంజుకొని 90 మార్కు దిగువకు చేరింది. దేశీయ, అంతర్జాతీయ పరిణామాలు రెండూ రూపాయి పతనానికి కారణమవుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా అమెరికా- భారత్ ట్రేడ్ డీల్ సహా వాణిజ్య లోటు పెరగడం, అంతర్జాతీయ విపణిలో డాలర్ డిమాండ్ పెరగడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తుండటం వంటివి రూపాయి పతనానికి దారితీస్తున్నాయి. రూపాయి భారీ పతనంతో ఈ ఏడాదిలో ఆసియాలో వరస్ట్ పెర్ఫామర్‌గా రూపాయే ఉండటం గమనార్హం. %ూశ్రీంశీ =ఋుం% - 'ఉపాధి హామీ' ఉసురు తీస్తున్నారు! ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 5.5 శాతం తగ్గింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై దిగుమతి సుంకాల్ని 50 శాతానికి పెంచడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. అమెరికా సుంకాల వల్ల మన ఎగుమతులు ప్రభావితం అయ్యాయి. అదే సమయంలో డాలర్ విలువ పెరుగుతుండటం వల్ల దిగుమతులు భారం అవుతున్నాయి. ఈ సుంకాలను తగ్గించుకునేందుకు భారత్-, అమెరికా చాలా కాలంగా చర్చలు కొనసాగిస్తున్నప్పటికీ ఇది ఎప్పుడు కుదురుతుందో ఇప్పటివరకు ఒక స్పష్టత రాలేదు. ఒకవేళ ఒప్పందం కుదిరినా భారత్‌పై సుంకాల్ని తగ్గించేందుకు అమెరికా అంగీకరిస్తుందో లేదో చూడాలి. దీనికి తోడు అంతర్జాతీయంగా అనిశ్చితి నేపథ్యంలో భారతీయ ఈక్విటీల నుంచి విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. 2025లోనే ఇప్పటివరకు చూస్తే విదేశీ ఇన్వెస్టర్లు 18 బిలియన్ డాలర్లకు పైగా విలువైన భారతీయ స్టాక్స్‌ను అమ్మేశారు. పోర్ట్‌ఫోలియో అవుట్ ఫ్లోస్‌లో ఇదో రికార్డు. %ూశ్రీంశీ =ఋుం% - 'కోర్-5' భ్రమ మాత్రమే %ూాంజవతీఅంవఎవత్% ఒక్క డిసెంబర్ నెలలోనే 500 మిలియన్ డాలర్లకుపైగా విలువైన బాండ్లను విక్రయించారు. విదేశీ పెట్టుబడులు తరలి వెళ్లడం వాణిజ్యపరంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలోనే రూపాయి విలువ తగ్గుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ బలహీనపడుతోంది. కానీ రూపాయి అంతకన్నా ఎక్కువ బలహీనపడటం ఇప్పుడు ఆందోళన కలిగించే అంశంగా మారింది అని చెప్పవచ్చు. అయితే క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం కూడా కాస్త ఆందోళన తగ్గించే అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే రూపాయి విలువ తగ్గే కొద్దీ చమురు కోసం ఎక్కువ డాలర్లు భారత్ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన నేపథ్యంలో తక్కువ డాలర్లకే ఆయిల్ లభిస్తుంది. రూపాయి విలువ తగ్గినట్లయితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఖర్చు పెరుగుతుంది. %ూశ్రీంశీ =ఋుం% - భారత జాతీయ ఆత్మకు 150 ఏళ్ల స్ఫూర్తి అలాగే భారత్ పలు విదేశీ బ్యాంకుల నుంచి, ఇతర దేశాల నుంచి గనుక అప్పులు తీసుకున్నట్లయితే వాటిపై చెల్లించే వడ్డీ డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. డాలర్లకోసం ఎక్కువ రూపాయలు చెల్లించాల్సి ఉంటుం ది. తద్వారా ఎక్కువ వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా ఇది నష్టం అని చెప్పవచ్చు. ఎందుకంటే ట్యూషన్ ఫీజును వారు డాలర్లలో చెల్లించాలి. రూపాయి బలహీనపడితే ఖర్చు పెరుగుతుంది. ఎగుమతుల కంటే దిగుమతులు అధికం కావడంతో వాణిజ్య లోటు పెరగడం కూడా రూపాయి పడిపోవడానికి ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఫలితంగా విదేశాల నుంచి దిగుమతి చేసే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. తద్వారా వాణిజ్య లోటు పెరుగుతుంది. వాణిజ్య లోటు పెరగడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది తీవ్ర నష్టం కలిగిస్తుందని చెప్పవచ్చు.

# వలసదారులకు మానవ హక్కులు వర్తించవా?



మానవ వలసలు ఒక ప్రమాదకర అంతర్జాతీయ సమస్యగా రోజు రోజుకు ప్రపంచ మానవాళిని వేధిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా నేటి వరకు కనీసం 70,000 మంది వలసదారులు తమ ప్రాణాలను కోల్పోయారని లేదా ఆచూకీ తెలియకుండా పోయిందని, వాస్తవానికి ఈ సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ఒక్కొక్క వలసదారుల మరణాలు ఒక్కో కుటుంబానికి తీరని వ్యథను మిగిల్చిందని గమనించాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా పలు కారణాలతో మానవ వలసలు క్రమంగా పెరగడం రానున్న కాలంలో ఒక భయానక మానవీయ సంక్షోభంగా మారనుందని స్పష్టం చేస్తున్నారు. దేశాల మధ్య యుద్ధాలు, అంతర్గత ఘర్షణలు, విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులు, నిరంకుశ పాలనలు, ఆహార అభద్రత, మానవీయ సంక్షోభాలు, ఆర్థిక అసమానతలు లాంటి పలు కారణాలు వలసదారుల సంక్షోభానికి ఆజ్యం పోస్తున్నాయి. 2023లో ప్రపంచవ్యాప్తంగా వలసదారుల వేదనలు పెరగడం, వలసల వరదలు పారడం, వలసదారుల కన్నీటి తుపానులు ప్రవహించడం చూశాం. ఇజ్రాయెల్ - పాలస్తీనా, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాలు, బంగ్లాదేశ్‌లో అంతర్గత రాజకీయ సంక్షోభం, ప్రకృతి విపత్తులు, ఆకలి కేకలు వంటి కారణాలతో మానవ వలసల వరదలు పారడం, ఇరుగు పొరుగు దేశాల్లోకి లేదా సురక్షిత ప్రాంతాల్లోకి శరణార్థులుగా చేరడం, యుద్ధాలు లేదా అల్లరులతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ఇండ్లు వదిలి వలసదారులు పట్టడం చూశాం. వలసదారుల శ్రమ శక్తి, నైపుణ్య లక్షణాలు, ఆవిష్కరణ ఆలోచనలు, ఔత్సాహిక ప్రవృత్తులు నేటి సమాజానికి ఎంతో ఉపకరిస్తాయని మరువరాదు. వలసదారులతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి కనిపిస్తుందని, వారికి అవకాశాలు కల్పిస్తే సమాజాభివృద్ధికి కూడా ఎంతగానో దోహదపడతారని తెలుసుకోవాలి. మిలియన్ల కొద్దీ వలసదారుల తమ గృహాలను వదిలి ప్రాణాలు కాపాడుకోవడానికి పిల్లలతో సహా సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ ఇతర దేశాలు లేదా ప్రాంతాలకు పరుగులు తీయడాన్ని ఒక అమానవీయ చర్యగా భావించిన ఐరాస సభ్యదేశాలు 'ఉపాధి హామీ' ఉసురు తీస్తున్నారు! వలసదారులపట్ల మానవ హక్కుల ఉల్లంఘనలకు సమాధానాలు, వారి దయనీయ పేదరికాలు, సమ్మిళిత అభివృద్ధి ఆశయాలు, వలసదారుల పరిరక్షణ పాలసీలు, వారి భద్రత, వారి శాంతి సురక్షలు, మానవీయ హక్కుల కల్పనలు, ఆకలి చావులను అడ్డుకోవడం, గౌరవంగా జీవించే హక్కులను కల్పించడం, స్వేచ్ఛను కలిపించడం, వివక్ష కోరల్లో చిక్కడం, హింసలపాలు కావడం, మానవ అక్రమ రవాణా వలలో చిక్కడం, వారి అభిప్రాయాలు, కన్నీళ్లకు విలువ లేకపోవడం లాంటివి పలు అంశాలను చర్చించి సరైన సమాధానాలు వెతకడానికి ఈ వేదికలు ఉపకరిస్తున్నాయి. అంతర్జాతీయ వలసదారుల దినం-2026 ఇతివృత్తంగా నా విజయ గాథ: సంస్కృతి, అభివృద్ధి (మై గ్రంట్ స్టోరీ: కల్చర్స్ అండ్ డెవలప్‌మెంట్) అనబడే అంశాన్ని ప్రచారం చేయడం జరుగుతోంది. వలసదారుల శ్రమదోపిడీ ఒక ప్రధాన సమస్యగా మారడం విచారకరం.తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణ రంగం, వ్యవసాయ రంగాలు, వ్యాపారాలు, నైపుణ్య రంగాల్లో బీహార్, యుపి, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ప్రజలు వలసలు రావడం చూస్తున్నాం. నిస్సహాయ పరిస్థితుల్లో కుటుంబాలు లేదా వ్యక్తులు పలు కారణాలతో తమ గృహాలను వదిలి ఇతర దేశాలకు లేదా ప్రాంతాలకు వెళ్లడాన్ని మానవ వలసలుగా పిలుస్తారు. భారత్ లాంటి దేశాల్లో పని, ఆహార భద్రత, పేదరికం లాంటి కారణాలతో పట్టణాలు లేదా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం చూస్తున్నాం. బలవంతంగా అయినా లేదా మరో దారిలేనపుడు వలసలు పెరుగుతున్నాయి. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, పర్యావరణ కారణాలతో భారతదేశంలో వలసలు కనిపిస్తున్నాయి.2026 వివరాల ప్రకారం భారత దేశవ్యాప్తంగా 45.6 కోట్ల మంది ఇతర రాష్ట్రాలు లేదా ప్రాంతాలకు వలసలు వెళ్లారని, వీరిలో 54 శాతం మంది పట్టణాలకు వలసలు వెళ్లినట్లు తెలుస్తున్నది. - భారత జాతీయ ఆత్మకు 150 ఏళ్ల స్ఫూర్తి యుపి, బీహార్ లాంటి రాష్ట్రాల నుంచి దాదాపు 88% ఇతర రాష్ట్రాలకు వలసల వరదలు పారడం చూస్తున్నాం. వలసదారుల సమస్య ఫలితంగా పౌరసమాజంపై సానుకూల, ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక, జనాభా పరమైన, సామాజిక, పర్యావరణ కోణాల్లో పలు సమస్యలు లేదా అనుకూల ఫలితాలు గమనించవచ్చు. మానవ హక్కులను కోల్పోవడం, సామాజిక అభద్రత, కనీస అవసరాల కొరత, గౌరవమైనా పని దొరక్కపోవడం, వైద్య ఆరోగ్య అభద్రత, కనీస వేతనాలు దొరక్కపోవడం, మురికివాడల్లో జీవనాలు లాంటి పలు సమస్యలు వలసదారులు వేధిస్తున్నాయి. వలసదారులు మన లాంటి సాధారణ మానవులే అని, వారికి కూడా గౌరవంగా జీవించే హక్కు ఉంటుందని తెలుసుకొని వారిని మన సమాజంలో భాగంగా చూసుకుందాం, మానవీయ విలువలను కాపాడుదాం.

# వికారాబాద్ ఆర్ టీసీ బస్సు స్టాండ్ లో

# కనీస వసతులు కల్పించాలి.

**పని చేయని సీ సి కెమెరాలు, బూజు పట్టిన**

**పట్టించుకోని అధికారులు**

**ప్రయాణికులకు మంచినీళ్లు**

**సౌకర్యం కల్పించాలి.**

**పట్టించుకొని అదికారులు బస్టాండ్లలో**

**నిత్యం పోలీస్ లను**

**నియమించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి. ఆర్**

**మహిపాల్.**






**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా.జనవరి 19.** వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో అనునిత్యం దొంగతనాలు పెరుగుతున్నాయి వాటిని అరికట్టాలని ప్రయాణికులకు విద్యార్థులకు రక్షణ కల్పించాలని బస్టాండ్ లో సందర్శించి ప్రయాణికులతో మాట్లాడుతూ వారికి వస్తున్న ఇబ్బందులు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న బస్ స్టాండ్ లో కనీస సౌకర్యాలు త్రాగునీరు అస్సలు లేదు. టాయిలెట్స్, మరుగుదొడ్లు,నీటి సౌకర్యం, సక్రమంగా లేవని, సీసీ కెమెరాలు, ఉన్న సక్రమంగా పనిచేయడం లేదు. అదనపు సిసి కెమెరాలు బస్టాండ్ మొత్తం కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే కలెక్టర్ డీఎం గారికి డిమాండ్ చేయడం జరిగింది. గత మూడు రోజుల క్రితం వికారాబాద్ బస్టాండ్లో పెద్దెముల్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులు బస్సు ఎక్కుతున్న క్రమంలో దొంగలు రెండు తులాలనర బంగారం పుస్తెలు గొలుసు దొంగలించడం జరిగింది పోలీసులకు ఫిర్యాదు చేసిన బస్టాండ్ లో ఉన్న సిసి కెమెరాలు పనిచేయడం లేదు బస్టాండ్ లో జరిగేటటువంటి దొంగతనాలను అరికట్టాలంటే బస్టాండ్ నలుమూలల సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. అనేకమంది ప్రయాణికులు వస్తూ ఉంటారు కాబట్టి విద్యార్థులు విద్యార్థినిలు వివిధ గ్రామాల నుండి వచ్చి బస్టాండ్ నుండి వెళ్తారు ఇలాంటి దొంగతనాలు, అమ్మాయిలపై జరుగుతున్న ఆకతాయిల వెధింపులు అరికట్టాలంటే బస్టాండ్లో ఉన్న సిసి కెమెరాలు ఊన్న వాటికన్నా అధిక సిసి కెమెరాలు పెట్టాలి బస్టాండ్లో ఇద్దరు కానిస్టేబుల్ నియమించాలి. ప్రయాణికులకు తాగడానికి నీరు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు బాగు చేయాలి. స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో బస్ స్టాండ్ లో కనీసం సౌకర్యాలు లేకపోవడం దుర్మార్గం అన్నారు.

సిపిఎం పార్టీ ఆర్టీసీ బస్టాండ్ లో కంట్రోల్ రూమ్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ ఆర్టీసీ డిఎంకు సమస్యలు విన్నవించడం జరిగింది. జిల్లా అధికారులు వెంటనే కలెక్టర్,స్పీకర్, సీఎం,డి ఏం స్పందించి ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది.లేనిచో స్పీకర్ ఇంటి ముందు ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ సుదర్శన్ నవీన్ జిల్లా కార్యదర్శి అక్బర్, బిచ్చయ్య పక్కిరియ్య ప్రయాణికులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రుతుక్రమంపై అవగాహన, శానిటరీ ప్యాడ్ల తయారీ, స్వయం ఉపాధి- 'ఫకీర్' యూనివర్సిటీ వినూత్న కార్యక్రమం





ప్రపంచం టెక్నాలజీలో దూసుకెళ్తున్నా కొన్ని విషయాల్లో ఎలాంటి మార్పు ఉండటం లేదు. ముఖ్యంగా మహిళల రుతుక్రమం విషయంలో ఇప్పటికి మూరుమూల ప్రాంతాల్లో ఉండే మహిళలకు సరైన అవగాహన లేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అయితే ఒడిశాకు చెందిన ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు గిరిజన ప్రాంతాల్లో ఉండే మహిళలు రుతుక్రమంలో ఉన్నప్పుడు శుభ్రంగా ఎలా ఉండాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. 'కాళికా' అనే కార్యక్రమం ద్వారా యూనివర్సిటీ క్యాంపస్‌లోనే శానిటరీ ప్యాడ్‌ల తయారీని ప్రారంభించి, వాటిని ఉచితంగా పంపిణీ చేస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారు. అంతేకాకుండా ఉపాధిని అందించడానికి విద్యార్థులు కొంతమందికి శిక్షణ కూడా ఇస్తున్నారు.

ప్రముఖ కవి ఫకీర్ మోహన్ సేనాపతి జయంతి మకర సంక్రాంతి సందర్భంగా 'కాళికా' ప్రాజెక్టును ప్రారంభించారు. మొదటి దశలో విశ్వవిద్యాలయం దత్తత తీసుకున్న నూపాధి, మర్ధరాజ్‌పూర్ గ్రామాల్లోని మహిళలకు ఈ ప్యాడ్‌లను ఉచితంగా అందిస్తున్నారు. కేవలం పంపిణీ మాత్రమే కాకుండా, విద్యార్థులు, సిబ్బందికి ఈ ప్యాడ్‌ల తయారీలో శిక్షణ ఇస్తూ వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నారు. తొలి విడతలో భాగంగా ఈ రెండు గిరిజన గ్రామాలలోని మహిళల్లో శానిటరీ ప్యాడ్‌ల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాబోయే రోజుల్లో హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఎమామి పేపర్ మిల్లు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఒడిశాకు చెందిన 'ప్యాడ్ గర్ల్' పాయల్ పటేల్ నేతృత్వంలోని 'పాయల్ ఇన్‌స్టిట్యూట్' ఈ ప్రాజెక్టుకు అవసరమైన యంత్రాలను, సాంకేతిక శిక్షణను అందించింది. ప్రతి ప్యాడ్‌లో పేపర్, పాలిమర్, రక్షణ అనే మూడు పొరలు ఉంటాయి. ప్యాడ్‌లు తయారు చేసిన తర్వాత వాటిని యూవీ సాంకేతికతతో శానిటైజ్ చేస్తారు. ఈ యూనిట్‌లో ఒకేసారి 100 ప్యాడ్‌లను శానిటైజ్ చేసి చేసే సామర్థ్యం ఉంది. మార్కెట్లో దొరికే బ్రాండెడ్ ఉత్పత్తుల కంటే ఇవి మెరుగైన నాణ్యతతో ఉన్నాయని టెక్నాలజీ ఇన్‌క్యూబేషన్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సునేందు నాయక్ తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవిష్యత్‌లో తమ సొంతంగా శానిటరీ ప్యాడ్‌లను తయారు చేసే యూనిట్‌ను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. తద్వారా స్వయం ఉపాధి పొందేలా వారికి శిక్షణ ఇస్తున్నారు.

సాధారణంగా మార్కెట్లో శానిటరీ ప్యాడ్ల కంటే ఇవి తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురానున్నట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంతోష్ కుమార్ త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు మహిళల్లో రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూనే, మరోవైపు విద్యార్థులు, సిబ్బందికి నైపుణ్య ఆధారిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన శానిటరీ ఉత్పత్తులు అందుబాటులో లేకపోవడం వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లు, ఆరోగ్య సంక్లిష్టతలను 'కాలిక' ద్వారా తగ్గిస్తున్నట్లు చెప్పారు.

"మార్కెట్లో శానిటరీ ప్యాడ్ల ప్యాకెట్ ధర సుమారు రూ.70 ఉంటే, మా యూనిట్‌లో తయారయ్యేవి రూ.30కే అందిస్తాం. ప్రస్తుతం అవగాహన కార్యక్రమం కింద ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఒక్క ప్యాడ్ తయారీకి అయ్యే ఖర్చు కేవలం రూ.3.70 మాత్రమే. యూనిట్ విజయవంతంగా నడిస్తే,పనిచేసే వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తాం" - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంతోష్ కుమార్ త్రిపాఠి

**భవిష్యత్‌లో కంపెనీగా నమోదు**

ప్రస్తుతం తయారవుతున్న ప్యాడ్లు అన్నీ ఉచిత పంపిణీకే వినియోగిస్తున్నామని, త్వరలో ఈ యూనిట్‌ను ఒక సంస్థగా నమోదు చేస్తామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కుకుమినా దాస్ తెలిపారు. నిబంధనల ప్రకారం భారీ ఎత్తున ఉత్పత్తి చేసి మార్కెట్ ధరల కంటే తక్కువ ధరకే విక్రయించే యోచన ఉందన్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు చెప్పారు.

# ఆర్ఎస్ఎస్, బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయ్: రాహుల్ గాంధీ

కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ స్థానిక సంస్థల సభ్యులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కూడా పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించడం అంటే అట్టడుగు స్థాయిలో వికేంద్రీకృత పాలనను రక్షించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ప్రభుత్వం ఏం చేసినా ప్రజలు మౌనంగా ఉండే సంస్కృతి పెరిగిపోతోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు మౌనంగా ఉంటేనే జాతీయ ఆస్తులను కొందరు పెద్ద వ్యాపారులు నియంత్రించగలరని బీజేపీ కూడా కోరుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ప్రజలు మౌనం వీడి ఎన్నికల ద్వారా మాట్లాడాలని సూచించారు.

"73వ, 74వ రాజ్యాంగ సవరణ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే అని మీరు గుర్తుంచుకోవాలి. ఒక పౌరుడికి ఒకే ఓటు అనేది రాజ్యాంగానికి పునాది. ప్రతీ ఒక్క పౌరుడికి మన పరిపాలనలో తన గొంతు వినిపించాలనేది రాజ్యాంగం ఆలోచన. బీజేపీ, ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్న వ్యత్యాసం మీరు కొద్దిగా లోతుగా చూస్తే అర్థమౌతుంది. వారు అధికారాన్ని కేంద్రీకరించడం వైపు నిలబడతారు. కాంగ్రెస్ అధికారాన్ని వికేంద్రీకరించడానికి మద్దతు ఇస్తుందని మీకు తెలుస్తుంది. వారు దేశ ప్రజల నుంచి సమ్మతిని కోరుకుంటారు కానీ దేశ ప్రజల గొంతు వినడానికి ఇష్టపడరు."

--రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేతరాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా మారిందని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు రాహుల్ గాంధీ. పంచాయితీ ఎన్నికల్లోలాగానే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. "సీనియర్ నేతలు దిల్లీకి వచ్చినప్పుడు చాలా సార్లు సమావేశం అవుతాము. అందులో వివిధ నేతలు, వారి అభిప్రాయాలు పంచుకుంటారు. వీటన్నింటిని పరిశీలిస్తే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఫ్ తప్పకుండా గెలుస్తుందని అర్థమవుతోంది. కానీ నాకు కాంగ్రెస్ గెలిస్తే ఏ పనులు చేయాలనే దానిపైనే ఎక్కువ ఆందోళన ఉంది. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానిక కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఒక విజన్‌ను అమలు చేస్తోంది. కేరళ ప్రజలు ఏం కోరుకుంటున్నారో దానిని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది." అని రాహుల్ గాంధీ అన్నారు.అంతకుముందు కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్ లీలావతికి ప్రదానం చేశారు రాహుల్. కలమస్సెరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్, ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు నిర్మితమవుతాయన్నారు. కానీ ప్రజలు తాము నమ్మిన విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదని చెప్పారు.

"దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలను గమనిస్తే అందరూ ఏదో ఒకదాన్ని విశ్వసిస్తున్నారు. కానీ, వారు నమ్మే విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదు. గొప్ప దేశాలు మౌనంతో నిర్మాణం కాలేవు. ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు, గొప్ప ప్రజలు నిర్మితమవుతాయి. ప్రస్తుత మౌన సంస్కృతిలో నాకు దక్కాల్సింది లభిస్తున్నంత కాలం ఏమి జరిగినా పర్వాలేదనే దురాశ భావన ఇమిడి ఉంది. ప్రజలు అవమానాలు, హత్యలకు గురవడాన్ని చూస్తున్నాను. " అని రాహుల్ గాంధీ అన్నారు.అంతకుముందు కొచ్చికి చేరుకున్న రాహుల్ గాంధీకి పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇందులో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కేరళ పర్యటన అనంతరం రాహుల్ గాంధీ, తన సొంత నియోజకవర్గం ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలికి వెళ్లనున్నారు. మన్రేగా స్థానంలో తీసుకువచ్చి వీబీ జీ రామ్ జీ 2025 చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించనున్న ఆందోళనల్లో పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.పరిగి/**పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.23 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు అధికారులు,స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.లిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు అన్నీ మహిళల పేరుమీదనే ఇస్తున్నామని తెలిపారు.ప్రతి లబ్ధిదారునికి నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని, పేదల కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రారంభించామని అన్నారు.ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా,ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుంది అని అందుకే ప్రతి పథకంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ముఖ్యంగా మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై చర్చ-




జనవరి 21-23 వరకు భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐసీడీఈఎం)-2026 జరగనుంది. ఈ సదస్సులో 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. దిల్లీలోని భారత్ మండపంలో మూడు రోజుల పాటు జరగనున్న ఐఐసీడీఈఎం కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై జరిగే చర్చలో ప్రపంచ పటంలో భారత్ కేంద్ర బిందువుగా నిలవనుంది. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదలైంది.

పత్రికా ప్రకటన ప్రకారం, ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణ రంగంలో భారత్ నిర్వహించే అతిపెద్ద ప్రపంచ సదస్సుగా ఐఐసీడీఈఎం- 2026 నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 100 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ సంస్థల ప్రతినిధులు, భారత్‌లోని విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులు, అలాగే ఎన్నికల రంగంలోని విద్యావేత్తలు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నికల నిర్వహణ సంస్థలు (ఈఎంబీ) మధ్య ఆలోచనలు, ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణల మార్పిడిని సులభతరం చేయడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం.భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలతో కలిసి జనవరి 21న ప్రారంభ సమావేశంలో ప్రతినిధులను స్వాగతించి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో సాధారణ, ప్లీనరీ సమావేశాలు ఉంటాయి. వీటిలో ఎలక్షన్ మేనేజ్‌మెంట్ బాడీలు (ఈఎంబీ) నాయకుల ప్లీనరీ, వర్కింగ్ గ్రూప్ సమావేశాలు, ప్రపంచ ఎన్నికల సవాళ్లు, ఆదర్శ అంతర్జాతీయ ఎన్నికల ప్రమాణాలు, ఎన్నికల ప్రక్రియలలో ఆవిష్కరణలు, ఉత్తమ పద్ధతులపై చర్చలు జరుగుతాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల కమిషనర్లు నేతృత్వంలో చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలలో నాలుగు ఐఐటీలు, ఆరు ఐఐఎంలు, 12 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు (ఎన్ఎల్‌యూలు), ఐఐఎంసీతో సహా ప్రముఖ విద్యా సంస్థలు కూడా పాల్గొంటాయి.ప్రపంచవ్యాప్తంగా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ బాడీలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లపై చర్చలు, సహకారాన్ని పెంపొందించడానికి ఈసీఐ మరో కీలక కార్యక్రమం చేపట్టనుంది. భారత ఎన్నికల కమిషన్ ఈఎంబీలతో 40కి పైగా ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించనుంది. ఈ కార్యక్రమం సందర్భంగా ఈసీఐ అన్ని ఎన్నికల సంబంధిత సమాచారం, సేవల కోసం ఈసీఐ వన్-స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఈసీఐనెట్‌ను ప్రారంభించనుంది. భారతదేశ ఎన్నికల స్థాయి, కార్యక్రమాలపై ఒక ప్రదర్శనతో పాటు, 2024 లోక్‌సభ ఎన్నికలపై రూపొందించిన ఇండియా డిసైడ్స్ అనే సిరీస్‌ను కూడా ప్రదర్శించనున్నారు.ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో తొలుత బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టింది. అప్పట్లో ఈ ప్రక్రియ వివాదస్పదమైంది. ఆ తర్వాత బంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి చేపడుతోంది. ఇప్పటికే ఇందులో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అయితే ఎస్ఐఆర్‌ను తొలి నుంచి దేశంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇది నిజమైన ఓటర్లను తొలగించే ప్రక్రియ అని ఆరోపిస్తున్నాయి. ఈసీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుమ్మక్కయ్యాయని విమర్శిస్తున్నాయి. లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అయితే ఏకంగా ఓట్ చోరీ అని ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రెస్‌మీట్‌లలోనూ భారత ఎన్నికల సంఘం, బీజేపీ సర్కార్‌పై మండిపడ్డారు.

## నీటి గుంతలో పడి టెకీ మృతిపై

## యూపీ సర్కార్ సీరియస్- సిట్ ఏర్పాటు- ఉన్నతాధికారిపై వేటు

ఉత్తర్‌ప్రదేశ్ నోయిడాలో ఒక నిర్మాణ స్థలంలో ఉన్న నీటి గుంత ఓ యువ ఇంజినీర్ ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటనను యూపీ సర్కార్ సీరియస్‌గా తీసుకుని చర్యలకు ఉపక్రమించింది. నోయిడా అథారిటీ సీఈఓ ఎం లోకేశ్‌పై వేటు వేసింది. అలాగే ఈ ప్రమాదంపై సిట్ విచారణకు ఆదేశించింది. గురుగ్రామ్‌లోని ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా యువరాజ్ మోహతా వర్క్ చేస్తున్నాడు. ఆఫీసు ముగించుకుని ఇంటికి తిరిగొస్తుండగా నోయిడాలోని సెక్టార్-150లోని ఏటీఎస్ లే గ్రాండియోస్ కూడలి వద్ద దట్టమైన పొగమంచు కారణంగా వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి, మురుగు కాలువ గోడను ఢీకొట్టింది. ఆ తర్వాత పక్కనే ఉన్న నీటి గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 27 ఏళ్ల యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ యువరాజ్ మెహతా మరణించాడు. నీటిలో ఊపిరాడక, అదే సమయంలో గుండెపోటుకు గురై యువరాజ్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అలాగే సహాయక చర్యలు కూడా సకాలంలో అందలేదనే ఆరోపణలు ఉన్నాయి.ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సుమారు నాలుగు గంటల పాటు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఇంజినీర్ యువరాజ్‌ను ప్రాణాలతో బయటకు తీయలేకపోయారు. కారుతో పాటు నీటిలో మునిగిపోయిన యువకుడి మృతదేహాన్ని మాత్రమే బయటకు తీశారు. మృతుడి తండ్రి రాజ్‌కుమార్ మెహతా ఫిర్యాదు మేరకు ఎంజే విష్‌టౌన్ ప్లానర్ లిమిటెడ్, లోటస్ గ్రీన్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే రెండు బిల్డర్ కంపెనీలపై నాలెడ్జ్ పార్క్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 105 (నరహత్య), 106 (నిర్లక్ష్యం వల్ల మరణానికి కారణమవ్వడం), 125 (ప్రాణానికి ప్రమాదం కలిగించే చర్య) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ఘనంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశం








సమస్త ప్రక్షాళనం/హత్నూర:ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర రెండో కార్యవర్గ సమావేశం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని బోరుపట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రామంలో జిల్లా అధ్యక్షులు బాలరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ కేంద్ర కమిటీ సభ్యులు చంద్రయ్య, వైద్యనాథ్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ స్థాపించి నేటికి 98 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర జిల్లా మండల కమిటీలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లనే నేడు రాష్ట్రంలో అమలవుతున్నటువంటి రిజర్వేషన్ సమానత్వం సౌభ్రాతృత్వం సమాన పనికి సమాన వేతనం మహిళా రిజర్వేషన్ ప్రతి వ్యక్తికి ఓటుకు కలిగించి తమకు నచ్చిన వ్యక్తి ఓటు ద్వారానే ఎన్నుకునే అధికారం రాజ్యాంగం రాసిన మహా గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు దళితరత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్, డాక్టర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి మధు లెట్టీ, సంగారెడ్డి మండల కన్వీనర్ రాంసింగ్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

### జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా హెల్త్ చెక్అప్ శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,






సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి. 19.వికారాబాద్. జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్ అధికారుల మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన “మెగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని“ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు , జిల్లా ఏ ఆర్ విభాగం మరియు హోం గార్డులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడికి గురయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారిలో ధైర్యాన్ని, దృఢత్వాన్ని నింపడమే ఈ మెగా శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం సిబ్బందికి ఈసిజి, రక్తపోటు (బీపీ), షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ మరియు హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు.. జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణులు), ఆర్థోపెడిక్ (కీళ్ల వ్యాధి నిపుణులు), కార్డియాలజిస్ట్ (గుండె సంబంధిత నిపుణులు), డెంటల్ మరియు కంటి పరీక్షలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు. కేవలం సిబ్బందికే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాక, తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “ఆరోగ్యమే మహాభాగ్యం“ అనే సూక్తి పోలీస్ వృత్తిలో ఉన్నవారికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించకూడదని, పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత విశ్రాంతికి సమయం కేటాయించాలని తెలిపినారు. కేవలం జబ్బు పడినప్పుడు మాత్రమే కాకుండా, ఇలాంటి ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో రాబోయే తీవ్ర అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని ఆమె సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి డిఆర్సిబి డీఎస్పీ జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేష్, ఏఓ ఖజామోహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ వైద్య సేవలను అందించారు. ఇట్టి కార్యక్రమం లో ప్రభుత్వ హాస్పిటల్,కంటినెంటల్,డాక్టర్ ఐ అగరర్వాల్, మాక్స్ విషన్, శ్రీ సాయి డెంటల్ ల డాక్టర్ లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ గారు, పలువురు సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# త్వరలో జరగబోయే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి మొగలి సునీత





సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి మొగలి సునీత రావు అధ్యక్షతన గాంధీభవన్ లో మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో క్రమశిక్షణ (డిసిప్లిన్) పై స్పష్టమైన హెచ్చరికలు ఉ ప్రోటోకాల్ ఉల్లంఘనలకు ఎటువంటి ఉపేక్ష లేదని డిస్టిక్ ప్రెసిడెంట్లు స్టేట్ ఆఫీస్ బేరర్స్ మీకు అప్పగించిన పని పూర్తి చేయాలని సునీత రావు అన్నారు.
ఏఐఎంసి / పిసిసి / టిఎంసి పిలుపు మేరకు జరిగే ప్రతి కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశం.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని గాంధీజీ పేరు మార్పుపై చర్చించడం జరిగిందని అన్నారు. ప్రతి జిల్లా నుంచి మంత్లీ యాక్టివిటీ రిపోర్ట్ తప్పనిసరిగా సమర్పించాలని సూచన.అన్ని కార్యక్రమాలకు సంబంధించిన పోస్టులను ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్లో తప్పనిసరిగా రీపోస్ట్ చేయాలనే ఆదేశం.
మంత్లీ రిపోర్ట్సను ఏఐఎంసి, టిఎంసి మరియు ఇన్చార్జ్ కమలాక్షి గారి మెయిల్ ఐడీకి మయూరి సింగ్ గారి మెయిల్ ఐడీకి పంపాలని సూచించారు.
ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రతిష్టాత్మకమైన ప్రియదర్శిని ఉడాన్ యోజన లో భాగంగా 33 జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లకు ఉచితంగా శానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ. చేయడం జరిగిందిప్రతి జిల్లా నుంచి 200 మంది బాలికల వివరాలతో లిస్టు సిద్ధం చేయాలని ఆదేశం బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్ ఉచిత పంపిణ. రేపటిల్లోగా అందరూ ప్రోగ్రాం చేయాలని. ఫొటోస్ వీడియోలు పెట్టాలని తెలిపారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేయడంతో పాటు ఎవరెవరు పోటీకి సిద్ధంగా ఉన్నారో వాళ్ళ పేర్లు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. పోటీ చేసే వారి పేర్లు అధిష్టానానికి తెలియజేస్తామని సునీత రావు గారు హామీ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హక్కులను కాల రాస్తుంది కాబట్టి ఉపాధి వర్కర్స్ ఎంతమంది ఉన్నారు వారితో కలిసి గ్రామపంచాయతీ దగ్గర కానీ పనిచేసే దగ్గర కానీ మహిళా కాంగ్రెస్ బ్యానర్ జెండాలు పెట్టుకొని వీబీ రామ్ జీ చట్టంలో నిరుద్యోగం పెరుగుతుందని మహిళలకు ఉపాధి అవకాశాలు తగ్గుతాయని అబద్ధాలతో కూడిన బిజెపి ప్రభుత్వం మోసం చేస్తుందని గతంలో కంటే ఇప్పుడు తక్కువ పని దినాలు తగ్గుతాయని వివరించాలి అని సునీత రావు అన్నారు.గతంలో గ్రామ పంచాయతీకి క్రమం తప్పకుండా నిధులు ఉండేవి కొత్త చట్టంతో కేంద్ర ప్రభుత్వం ప్రమాణాల ప్రకారం నిధులు కేటాయిస్తుందట అని తెలపాలి. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రెసిడెంట్స్. స్టేట్ వైస్ ప్రెసిడెంట్స్. జనరల్ సెక్రెటరీలు. సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.పరిగి/పరిగి మండలం యాబాజిగూడ సర్పంచ్ కంకరి యాదమ్మ నరసింహులు గారు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారితో పాటు ఉప సర్పంచ్,వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పరిగి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి” అని ఎమ్మెల్యే కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని,గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టితోనే సాధ్యమని ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని సర్పంచ్ తెలిపారు

## మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కు అందజేసిన వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టరు ఎం.సుధీర్.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19. సోమవారం వికారాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాలులో మెప్మా స్వయం సహాయక సంఘ మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో 2023-24 ఖఅం 2024-25 సం. లో బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు తీసుకున్న 317 స్వయం సంఘాలకు గాను మొత్తం రూ.95.00 లక్షల రూపాయలు చెక్కు ను అందజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ అడిషనల్ కలెక్టరు ఎం.సుధీర్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల.శ్రీనివాస్ గారు, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ , మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మద్ , ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఎం.సి అర్బన్ శ్రీ.గుజ్జరి రవి.కుమార్ , టి.ఎం.సి శ్రీ.ఎం. వెంకటేశ్ , ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్లు మరియు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వికారాబాద్లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### క్వింటాల్కు రూ. 8 వేల మద్దతు ధర -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాఫెడ్, టీజీ మార్క్ ఫెడ్ డి సీ ఏం ఎస్ వారిచే నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కందులు విక్రయించే రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకొని కింటలకు 8 వేల రూపాయలు మద్దతు ధర పొందాలని దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అతిధులు గా మాజీ మున్సిపల్ చైర్మన్ వి సత్యనారాయణ గారు, గారు,డీసీసీబీ డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ , మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి , అనంత్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేష్ నాయక్, రాజు నాయక్,సురేష్, నాగిరెడ్డి, పాపి రెడ్డి, పాండురంగ రెడ్డి, ప్రభాకర్, నర్సిములు రంగా రెడ్డి మరియు మార్కెట్ కమిటీ అధికారులు, మార్క్ ఫెడ్, అధికారులు పాల్గొన్నారు.

## నాలుగో తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి (రెవిన్యూ), సుధీర్ (లోకల్ బాడీ), జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, డి.ఆర్.డి.ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ . పర్వీన్ ఖాతున్, కలెక్టరేట్ రెవిన్యూ శాఖ సిబ్బంది.తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగులు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారిచే క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రెసిడెంట్ సెక్రటరీ, వికారాబాద్ జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, మరియు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, మరియు కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

# చిరు ప్రాయం పదునైన వ్యూహం గొప్ప గొప్ప విజయాలు..

**సమస్త ప్రక్షాళనం, జనవరి 19, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :-** తన ఎత్తుగడలతో ప్రత్యర్థులను చిత్తు చేస్తుంది. పావులను పరుగెత్తిస్తోంది. చివరకు గేమ్ చేంజర్ గా నిలుస్తోంది. తనే చిన్నారి షేక్ షాజ్వా. వయసు ఆరు సంవత్సరాలు (6), కానీ చెస్ పావులతో ఆడుకోవడంలో వయస్సుకు మించిన మహా మేధావి.

వివరాల్లోకి వెళితే....జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న షేక్ సాజిత్, షేక్ ఘోరీ ల కూతురు షేక్ షాజ్వా (6) సికింద్రాబాద్ లోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో యూకేజీ చదువుతోంది. చిన్నప్పటి నుంచి చెస్ ఆటపై ఉన్న ఆసక్తితో మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో తన ప్రతిభను చూపుతూ సుమారు 80 మెడల్స్ గెలిచి అందరినీ ఔరా అనిపించింది. ఇటీవల అస్సాంలో ఆల్ అస్సాం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ జాతీయ స్కూల్ (అండర్ -7) ఛాంపియన్ షిప్ 2025 లో పాల్గొని గెలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాపర్ గాను, జాతీయ స్థాయిలో 9వ స్థానంలో నిలిచింది.

ఈ సందర్భంగా సోమవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ సాజిద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలువగా లిటిల్ ఛాంపియన్ షేక్ షాజ్వా ను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ సందర్భంగా చిన్నారి షేక్ షాజ్వా ను అభినందిస్తూ రాబోయే



రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలని ఆశీర్వదించారు. చెస్ క్రీడా పోటీల్లో షేక్ షాజ్వా మరింత ఉత్తమ ఫలితాలను సాధించాలని, చిన్నారి షేక్ షాజ్వా ఉజ్వల భవిష్యత్తుకు తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

ఇదిలా ఉండగా రానున్న రోజుల్లో తన మేధాశక్తిని, క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకుంటూ యంగ్ గ్రాండ్ మాస్టర్ గా గెలవాలన్నదే తన లక్ష్యమని షేక్ షాజ్వా ఎమ్మెల్యే కి తెలియజేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన డాక్టర్ మెతుకు ఆనంద్.



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19**వికారాబాద్ జిల్లా: బీఆర్ఎస్ పార్టీ జెండాలను కూల్చివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై వికారాబాద్ జిల్లాలో రాజకీయ సెగలు రేగుతున్నాయి. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌హొసోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు.ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, ప్రతిపక్ష పార్టీ జెండాలను తొలగించాలని పిలుపునివ్వడం అత్యంత దారుణమని . ఇది ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని, అధికార మదంతో రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రసంగిస్తున్న సీఎంపై తక్షణమేహొచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ సీ పి అనంతయ్య పాండు సుభాన్ రెడ్డి. రఘుపతి. తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ రోహిత్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పరిమళ

**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.తాండూర్.** తాండూరు ఏంపిటి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె అనుచరులతో పాటు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ అదేవిధంగా 13 మరియు 15 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకులకు పైలెట్ రోహిత్ రెడ్డి గారు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పైలెట్ రోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ..తాండూరు మున్సిపల్ ను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నది. ఎమ్మెల్యే తలకిందులుగా తపస్సు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలవదు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే మున్సిపాలిటీలలో తాండూరు మొదటి స్థానంలో ఉంటుంది. నీకు అభ్యర్థులు దొరకక నా లెఫ్ట్, రైట్ ను అడుక్కుంటున్నావు.మీ దొంగ హామీలు, దొంగ గ్యారంటీలతో మోసపోయినట్లు ప్రజలు గ్రహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మనోహర్ రెడ్డి నీ నమ్మకండి వాడుకుని వదిలేస్తాడు.శ్రీనివాస్ రెడ్డి భిక్షతో మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు.కాంగ్రెస్ పార్టీ ని సమాధి కట్టడానికి తాండూరు ప్రజలు ఫిక్స్ అయ్యారు.తాండూరుకు మంజూరు అయిన రూ.18 కోట్ల నిధుల్లో రూ.15 కోట్లు జాతీయ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రుణం కాగా తాండూరు మునిసిపాలిటీ శ్రీ ఈ లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించాలి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.3 కోట్లు మాత్రమే.జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్



రాజు గౌడ్, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, శ్రీనివాస్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, వార్డ్ ఇంచార్జీ సందీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు మంఖాల రాఘవేందర్, వరాల శ్రీనివాస్ రెడ్డి, సంగీత ఠాకూర్, అనురాధ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సలీం, నాయకులు బషారత్, యూనిస్ తదితరులు ఉన్నారు.

# రాత్రికి రాత్రే కోటీశ్వరుడైన డ్రైవర్- సంక్రాంతి లాటరీలో రూ.10 కోట్ల జాక్‌పాట్

హరియాణాకు చెందిన ఓ డ్రైవర్ రాత్రికి రాత్రే కోటీశ్వరుడయ్యాడు. లాటరీలో ఏకంగా రూ.10 కోట్ల జాక్‌పాట్ కొట్టాడు. పంజాబ్ స్టేట్ డియర్ లాటరీ (లోహ్రీ మకర సంక్రాంతి బంపర్ 2026)లో డ్రైవర్‌కు ఈ అదృష్టం వరించింది. దీంతో లాటరీ విజేత, అతడి కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.సిర్సా జిల్లా రానియాలోని ముహమ్మద్‌పురియా గ్రామానికి చెందిన డ్రైవర్ పృథ్వీ సింగ్‌కు రూ.10 కోట్ల లాటరీ తగిలింది. పృథ్వీ దబ్వాలి సమీపంలోని కిలియన్‌వాలిలో మదన్ సింగ్ అనే విక్రేత నుంచి పంజాబ్ స్టేట్ డియర్ లాటరీ (లోహ్రీ మకర సంక్రాంతి బంపర్ 2026) టికెట్‌ను కొనుగోలు చేశాడు. ఆ లాటరీ టికెట్ నెంబరు 327706. ఆ టిక్కెట్టే పృథ్వీ జీవితాన్ని పూర్తిగా మార్చేసింది.

పృథ్వీ సింగ్ కొనుగోలు చేసిన లాటరీ టికెట్ మొదటి బహుమతి గెల్చుకుంది. దీంతో అతడికి రూ.10 కోట్ల జాక్‌పాట్ తగిలింది. కుటుంబ పోషణ కోసం డ్రైవర్‌గా పనిచేస్తున్న పృథ్వీకి అంత మొత్తంలో లాటరీ తగలడంతో సంతోషం వ్యక్తం చేశాడు. అలాగే అతడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సైతం ఆనందం వ్యక్తం చేశారు. పృథ్వీకి భార్య సుమన్, కుమార్తె రితిక, ఆరేళ్ల కుమారుడు దక్ష, సోదరుడు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. పృథ్వీ భార్య సుమన్ ఓ స్కూల్‌లో ప్యూన్‌గా పనిచేస్తోంది.

పృథ్వీ సింగ్ లాటరీలో రూ.10 కోట్లు గెలుచుకోవడంతో అతడి కుటుంబం సంతోషంలో మునిగితేలుతోంది. పృథ్వీ ఆరేళ్ల కుమారుడు దక్ష కూడా లాటరీ గెలిచిన తర్వాత చాలా ఆనందంగా ఉన్నాడు. ఈ డబ్బులతో విలాసవంతమైన కారు కొనాలనే కోరికను వ్యక్తం చేశాడు.

పిల్లల భవిష్యత్తు కోసం ఆ డబ్బులను వాడుతాను : లాటరీ విజేత పృథ్వీ సింగ్

"నేను పంజాబ్‌లోని కిలియన్‌వాలి గ్రామంలో ఈ లాటరీ టికెట్‌ను కొన్నాను. మూడో ప్రయత్నంలోనే లాటరీలో జాక్‌పాట్ కొట్టాను. నేను ఇంత త్వరగా లాటరీ విజేతగా నిలుస్తానని ఊహించలేదు. నేను ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నాను. లాటరీ డబ్బులతో నేను నా కోరికలను నెరవేర్చుకుంటాను. నా పిల్లల భవిష్యత్తును నిర్మిస్తాను. " అని లాటరీ విజేత పృథ్వీ సింగ్ తెలిపాడు.

'మా ఇంటికి వందలాది మంది వస్తున్నారు'

మరోవైపు, తన భర్త పృథ్వీ లాటరీ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉన్నానని, ప్రస్తుతం తమ ఇంటికి వందలాది మంది వస్తున్నారని సుమన్ పేర్కొంది. తన భర్తను అభినందించేందుకు ప్రజలు నిరంతరం వస్తూనే ఉన్నారని వెల్లడించింది. ఈ లాటరీ సొమ్మును తమ పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు చేస్తామని స్పష్టం చేసింది.

దబ్వాలి సమీపంలోని కిలియన్‌వాలీలో చాలా సంవత్సరాలుగా లాటరీ టికెట్లు అమ్ముతున్నానని విక్రేత మదన్ సింగ్ తెలిపాడు. తాను అమ్మిన చాలా టికెట్లకు లాటరీ తగిలిందని అన్నాడు. హరియాణా, పంజాబ్, రాజస్థాన్‌కు చెందిన వారికి జాక్‌పాట్ తగిలిందని పేర్కొన్నాడు. సిర్సాకు చెందిన డ్రైవర్ పృథ్వీ సింగ్ 10 కోట్ల రూపాయల లాటరీని గెలుచుకున్నాడని వెల్లడించాడు.

'గ్రామంలో ఆనందకరమైన వాతావరణం'

పృథ్వీ డ్రైవర్‌గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని ముహమ్మద్‌పురియా గ్రామ పెద్ద పేర్కొన్నారు. పృథ్వీ కొనుగోలు చేసిన టికెట్‌కు లాటరీ తగిలిందని వెల్లడించారు. లాటరీలో పృథ్వీకి 10 కోట్ల రూపాయలు తగిలిందని అన్నారు. దీంతో పృథ్వీ కుటుంబంలో, గ్రామంలో ఆనందకరమైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు.

# మూడేళ్ల నిరీక్షణకు తెర

## తప్పిపోయిన యువకుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన నవాబ్‌పేట్ పోలీసులు

**సమస్త ప్రక్షాళనం – నవాబ్‌పేట్, జనవరి 19 :**కర్తవ్య నిర్వహణలో మానవత్వాన్ని చాటుకున్నారు నవాబ్‌పేట్ పోలీసులు. గత మూడు నెలలుగా కనిపించకుండా పోయిన పులిమామిడి గ్రామ యువకుడిని క్షేమంగా కనిపెట్టి, సోమవారం నాడు తల్లిదండ్రులకు అప్పగించి వారి కళ్లల్లో ఆనందాన్ని నింపారు.

వివరాల్లోకి వెళ్తే..

నవాబ్‌పేట్ మండలం పులిమామిడి గ్రామానికి చెందిన అవుసలి కిషన్ కుమారుడు అవుసలి అనిల్ మూడు నెలల క్రితం అదృశ్యమయ్యాడు. కొడుకు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు తిరగని బస్టాండ్ లేదు, వెతకని రైల్వే స్టేషన్ లేదు. బంధుమిత్రుల ఇళ్లలో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. కొడుకు బెంగతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

**పోలీసుల పట్టుదల – ఫలితమిచ్చిన గాలింపు**

కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన సి.ఐ గారి పర్యవేక్షణలో, నవాబ్‌పేట్ ఎస్.ఐ జి.పుండ్లిక్ గారు ఈ కేసును సవాలుగా తీసుకున్నారు. తల్లిదండ్రుల ఆవేదనను చూసి చలించిన ఎస్.ఐ గారు, ధృడ సంకల్పంతో మూడు నెలల పాటు నిరంతరం గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, క్షేత్రస్థాయి



సమాచారాన్ని సేకరిస్తూ ఎట్టకేలకు అనిల్ ఆచూకీ కనుగొన్నారు. సోమవారం అనిల్‌ను సురక్షితంగా తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**పోలీసులకు పాదాభివందనం చేసిన తల్లిదండ్రులు**

తమ కొడుకుని తిరిగి చూసుకున్న కిషన్ దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు. "మా కొడుకు దక్కకపోతే మేము ప్రాణాలతో ఉండేవాళ్లం కాదు. ఎస్.ఐ గారు మా బిడ్డ ప్రాణాలతో పాటు మా కుటుంబం మొత్తాన్ని కాపాడారు. మేము జీవితాంతం వారికి రుణపడి ఉంటాం" అని కన్నీటి పర్యంతమయ్యారు.

**గ్రామస్తుల అభినందనలు**

పోలీసుల సమయస్ఫూర్తిని, అంకితభావాన్ని పులిమామిడి గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా రత్నమొల్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్), సర్పంచ్ దాన నర్సింలు, మాజీ సర్పంచ్ వెంకయ్య, మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి గారు పోలీసులు చేసిన ఈ గొప్ప కార్యానికి గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు.

# గుండెలోకి తూటా వెళ్లకుండా అడ్డుకున్న ఫోన్- బాధితుడి ప్రాణాలు సేఫ్



పిస్తోల్ నుంచి దూసుకొచ్చిన బుల్లెట్‌ను మొబైల్ ఫోన్ అడ్డుకుని ఓ వ్యక్తి ప్రాణాలు పోకుండా కాపాడింది. మధ్యప్రదేశ్‌లో ఒక ఆటో డ్రైవర్, ఇతరులకు మధ్య జరిగిన వివాదం జరిగింది. ఆ గొడవ చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు హత్యాయత్నానికి దారితీసింది. నలుగురు నిందితులు ఆటో డ్రైవర్‌పై విచక్షణా రహితంగా దాడి చేసి, పిస్తోల్‌తో కాల్పులు జరిపారు. అయితే, ఆటో డ్రైవర్ అదృష్టవశాత్తూ తన చొక్కా పైజేబులో ఉన్న మొబైల్ ఫోన్ కారణంగా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు.

ఘటన నేపథ్యమిదేసత్నా జిల్లా, కోల్‌గవా పోలీస్ స్టేషన్ పరిధిలోని మహీంద్రా ఏజెన్సీ సమీపంలో శనివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. విద్యాసాగర్ నిషాద్ (అలియాస్ కల్లూ) అనే వ్యక్తి తన ఆటోతో వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న బైక్‌ను స్వల్పంగా ఢీకొట్టింది. ఈ చిన్న వివాదంపై బైక్‌పై ఉన్న నలుగురు యువకులు ఆటో డ్రైవర్‌తో తీవ్ర వాగ్వాదానికి దిగారు. గొడవ ముదరడంతో ఆగ్రహానికి గురైన నిందితులు విద్యాసాగర్‌పై విచక్షణారహితంగా దాడి చేసి, తమ వద్ద ఉన్న పిస్తోల్‌తో కాల్పులు జరిపి, అక్కడి నుంచి పరారయ్యారు.దుండగులు జరిపిన కాల్పుల్లో ఒక బుల్లెట్ విద్యాసాగర్ కాలుకు తగలగా, మరో బుల్లెట్ నేరుగా అతని ఛాతి వైపు దూసుకొచ్చింది. ఆ సమయంలో విద్యాసాగర్ తన షర్ట్ చెస్ట్ పాకెట్‌లో మొబైల్ ఫోన్ ఉంది. దూసుకొచ్చిన బుల్లెట్ మొబైల్‌కు తగిలి ఆగిపోవడంతో, అది గుండెలోకి వెళ్లకుండా నిలిచిపోయింది. దీంతో అతడికి పెను ప్రమాదం తప్పింది. మొబైల్ ఫోన్ బుల్లెట్ ధాటికి పూర్తిగా ధ్వంసమైంది. కానీ, అది ఒక రక్షణ కవచంలా పనిచేసి ఆటో డ్రైవర్ ప్రాణాలను కాపాడగలిగింది.స్థానికులు వెంటనే సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన విద్యాసాగర్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై సత్నా సీఎస్పీ దేవేంద్ర సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, "ఇది కోల్‌గావా పోలీస్ స్టేషన్ పరిధిలో రేవా రోడ్డులోని మహీంద్రా ఏజెన్సీ ముందు జరిగిన కేసు, ఇక్కడ విద్యాసాగర్ నిషాద్ అలియాస్ కల్లుపై కాల్పులు జరిగాయి. ఈ కేసులో మేం నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, తనిష్క్ సింగ్‌తో పాటు మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేశాం. ఘటనలో ఉపయోగించిన పిస్తోల్, అపాచీ బైక్‌ను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నాం.

## పైలెట్ రోహిత్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పరిమళ మరియు సీనియర్ నాయకులు రవీందర్.

**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. జనవరి 19.తాండూర్.** తాండూరు ఏంపిటి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె అనుచరులతో పాటు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ అదేవిధంగా 13 మరియు 15 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకులకు పైలెట్ రోహిత్ రెడ్డి గారు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పైలెట్ రోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ..తాండూరు మున్సిపల్ ను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నది. ఎమ్మెల్యే తలకిందులుగా తపస్సు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలవదు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే మున్సిపాలిటీలలో తాండూరు మొదటి స్థానంలో ఉంటుంది. నీకు అభ్యర్థులు దొరకక నా లెఫ్ట్, రైట్ ను అడుక్కుంటున్నావు.మీ దొంగ హామీలు, దొంగ గ్యారంటీలతో మోసపోయినట్లు ప్రజలు గ్రహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మనోహర్ రెడ్డి నీ నమ్మకండి వాడుకుని వదిలేస్తాడు.శ్రీనివాస్ రెడ్డి భిక్షతో మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే



అయ్యారు.కాంగ్రెస్ పార్టీ ని సమాధి కట్టడానికి తాండూరు ప్రజలు ఫిక్స్ అయ్యారు.తాండూరుకు మంజూరు అయిన రూ.18 కోట్ల(ఖ×ణఖీ) నిధుల్లో రూ.15 కోట్లు జాతీయ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రుణం కాగా తాండూరు మునిసిపాలిటీ శ్రీ ఈ లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించాలి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.3 కోట్లు మాత్రమే.

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, శ్రీనివాస్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, వార్డ్ ఇంచార్జీ సందీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు మంఖాల రాఘవేందర్, వరాల శ్రీనివాస్ రెడ్డి, సంగీత ఠాకూర్, అనురాధ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సలీం, నాయకులు బషారత్, యూనిస్ తదితరులు ఉన్నారు.

## విద్యాభివృద్ధి కోసం ముందుకు రావడం అభినందనీయం - డాక్టర్ రఘు





విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిమిషకవి నవీన్ -దివ్య, గోనె సురేందర్ - మేఘనలు శిశుమందిర్ లో రెండు అదనపు తరగతి గదుల కోసం సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరు నిమిషకవి నవీన్ -దివ్య, గోనె సురేందర్ - మేఘనలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిమిషకవి నవీన్ -దివ్య, గోనె సురేందర్ - మేఘనలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేనిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జీ కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బండారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్, స్థానిక నాయకులు రమేష్, రాములు, గోపి, రాజు, సురేష్, సుదర్శన్, తుకారం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు ఇక పూనకాలే.! బెస్ట్ బార్ల లిస్టు వచ్చేసిందిగా..

ఈ ఏడాది దేశంలోనే అత్యుత్తమ బార్‌గా బెంగళూరుకు చెందిన బార్ స్పిరిట్ ఫార్వర్డ్ నిలిచింది.



విభిన్నమైన కాక్‌టెయిల్స్, అద్భుతమైన యాంబియెన్స్‌తో ఈ బార్ జ్యూరీని మెప్పించింది. విశేషం ఏంటంటే.. రెండో స్థానాన్ని కూడా బెంగళూరుకే చెందిన సోకా బార్ కైవసం చేసుకోవడం. టాప్-5లో నిలిచిన బార్ల జాబితా ఇదే

వీకెండ్ వచ్చిందంటే చాలు.. కాస్త చిల్ అవ్వడానికి మంచి బార్ ఎక్కడుందా? అని వెతికే మందుబాబులకు క్రేజీ అప్‌డేట్ ఇది. ప్రతి ఏటా ఇచ్చే ఇండియాస్ 30 బెస్ట్ బార్స్ -2025 ర్యాంకింగ్స్ తాజాగా విడుదలయ్యాయి. అయితే ఈసారి ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఎప్పుడూ టాప్‌లో ఉండే ముంబై, ఢిల్లీ నగరాలను వెనక్కి నెట్టి దక్షిణాది నగరం బెంగళూరు అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గోవాలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ అవార్డులను ప్రకటించారు. ఈ ఏడాది లిస్ట్‌లో టాప్-5లో ఉన్న బార్లు ఏవి? మన హైదరాబాద్ పరిస్థితి ఏంటి.? పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

ఈ ఏడాది దేశంలోనే అత్యుత్తమ బార్‌గా బెంగళూరుకు చెందిన బార్ స్పిరిట్ ఫార్వర్డ్ నిలిచింది. విభిన్నమైన కాక్‌టెయిల్స్, అద్భుతమైన యాంబియెన్స్‌తో ఈ బార్ జ్యూరీని మెప్పించింది. విశేషం ఏంటంటే.. రెండో స్థానాన్ని కూడా బెంగళూరుకే చెందిన సోకా బార్ కైవసం చేసుకోవడం. టాప్-5లో నిలిచిన బార్ల జాబితా ఇదే..

తెలుగు రాష్ట్రాల నుంచి మన భాగ్యనగరంలోని బార్లు కూడా ఈ ప్రతిష్టాత్మక లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాయి. బార్ కిన్-రూ బార్ 22వ స్థానంలో నిలిచి హైదరాబాద్ గర్వపడేలా చేసింది. రూ అనే బార్ 26వ స్థానంలో నిలిచి నగరంలోని బార్ కల్చర్ ఏ స్థాయిలో ఉందో చాటిచెప్పింది. గత ఆరేళ్లుగా సాగుతున్న ఈ అవార్డుల చరిత్రలో తొలిసారిగా టాప్-4 స్థానాల్లో ముంబై లేదా ఢిల్లీకి చెందిన ఒక్క బార్ కూడా లేకపోవడం విశేషం. ముంబైకి చెందిన పాపులర్ బార్ అమెరికానో 10వ స్థానానికి పరిమితమైంది. దేశవ్యాప్తంగా ఉన్న 250 మందికి పైగా బార్ నిపుణులు, ఫుడ్ ఇన్ ఫ్లూయెన్సర్లు, జ్యూరీ సభ్యులు కలిసి ఈ ర్యాంకింగ్స్‌ను ఇస్తారు. డ్రింక్స్ క్వాలిటీ, సర్వీస్, ఇంటీరియర్ అక్కడ దొరికే స్నాక్స్ ఆధారంగా ఈ ఎంపిక జరుగుతుంది.

## విమానంలో కలకలం సృష్టించిన టిష్యూ పేపర్.. దెబ్బకు లక్నోలో అత్యవసర ల్యాండింగ్

ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. బాంబు బెదిరింపు తర్వాత, విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానం తనిఖీ తర్వాత బాంబు లేదని తెలిసి, అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు వర్గాలు తెలిపాయి. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజాన్ని నిర్ధారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. బాంబు బెదిరింపు తర్వాత, విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానం తనిఖీ తర్వాత బాంబు లేదని తెలిసి, అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు వర్గాలు తెలిపాయి. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజాన్ని నిర్ధారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. "విమానంలో బాంబు" అని రాసి ఉన్న నోట్ ఉన్న టిష్యూ పేపర్‌పై దర్యాప్తు జరుగుతోంది. ఈ సంఘటన ఢిల్లీ నుండి బాగ్డోగ్రాకు ప్రయాణిస్తున్న ఇండిగో 6జు-6650 విమానంలో చోటు చేసుకుంది. ఈ మొత్తం సంఘటనకు సంబంధించి లక్నో కమిషనరేట్ పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో బాంబు బెదిరింపు వచ్చిందని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ూుజ) ద్వారా సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే, అన్ని భద్రతా ప్రమాణాలు, సూచించిన ప్రోటోకాల్‌లను అనుసరించి విమానాన్ని లక్నో విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఉదయం 9:17 గంటలకు విమానం లక్నో విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆ తర్వాత విమానాన్ని ఐసోలేషన్ బేలో నిలిపి ఉంచారు. ప్రాథమిక దర్యాప్తులో, విమానం లోపల నుండి టిష్యూ పేపర్‌పై చేతితో రాసిన నోట్ దొరికింది. దానిలో "విమానంలో బాంబు" అని రాసి ఉంది. ఈ నోట్ ఆధారంగా, భద్రతా సంస్థలు దర్యాప్తును మరింత తీవ్రతం చేశారు. విమానంలో మొత్తం 222 మంది ప్రయాణికులు, ఎనిమిది మంది శిశువులు ఉన్నారని పోలీసులు తెలిపారు. అదనంగా, ఇద్దరు పైలట్లు, ఐదుగురు సిబ్బంది కూడా విమానంలో ఉన్నారు. భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రయాణికులతోపాటు సిబ్బందిని విమానం నుండి సురక్షిత ప్రాంతానికి తరలించారు.

# సమ్మక్కఉసారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి - రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







: రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా నిర్వహించే ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సమ్మక్కఉసారలమ్మ వనదేవతల జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జాతర నిర్వహణలో భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అడ్లూరి స్పష్టం చేశారు. ధర్మారం మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జాతర సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి కొరత లేకుండా బోరుబావులు, తాత్కాలిక నీటి ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా, శుభ్రత నిర్వహణకు ప్రత్యేక చర్యలు, రవాణా సౌకర్యాల మెరుగుదలతో పాటు వైద్య శిబిరాల ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తో కలిసి పలు ప్రాంతాల్లోని సమ్మక్కఉసారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతర పనుల సమీక్ష సమావేశంలో పాల్గొని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తిస్తూ, జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సూచించారు. మండలంలో సుమారు 8 గ్రామాల్లో సమ్మక్కఉసారలమ్మ అమ్మవార్ల జాతరలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేయనున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





### -పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

:జగిత్యాల జిల్లా కేంద్రంలో మాతా శిశు,మెడికల్ కాలేజీ దగ్గర 235 కోట్లతో నిర్మించనున్న నూతన ఆసుపత్రి భూమిపూజ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సభ ఏర్పాట్లకు స్థల పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు.

అనంతరం ప్రారంభం కానున్న క్రిటికల్ కేర్ యూనిట్ , సెంట్రల్ మెడిసిన్ స్టోర్ లను ఎమ్మెల్యే పర్యవేక్షించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు..రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటు తో అత్యవసర వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. క్రిటికల్ కేర్ మరియు నూతన ఆసుపత్రితో 20 మండలాలు ఐదు మున్సిపాలిటీలకు ఉపయోగం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్ల సహకారంతో జిల్లా కేంద్రంలో విద్యా వైద్యానికి అత్యధిక మంజూరు. క్రిటికల్ కేర్ ప్రారంభం తో డయాలసిస్, అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు,3 ఆపరేషన్ థియేటర్ లు అందుబాటు లోకి వస్తాయి. జగిత్యాల నిరంతర అభివృద్ధి కోసం కృషి చేస్తా చల్గల్ వాలంటరీ క్షేత్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మినీ స్టేడియం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానున్నాయి

నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి గారికి మంత్రులకు జగిత్యాల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సీనియర్ నాయకులు వారి స్తాయి దిగజారి మాట్లాడడం మానుకోవాలని ఈసందర్భంగా హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, సూపరిండెంట్ కృష్ణ మూర్తి, ఇఇ విశ్వ ప్రసాద్, డిఇ రాజారెడ్డి, పిఎంఒ లుడా. శ్రీపత్ , డా.నరేష్, డా.గీతిక, డా.స్వరూప, నాయకులు సందీప్ రావు మాజీ పాక్స్ చైర్మెన్, నోముల శేఖర్ రెడ్డి,మతులపురం శేఖర్,నాగుల శ్రీనివాస్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసిన -కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



:కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో క్రీడా మైదానం లేకపోయినా, గ్రామస్తులే స్వయంగా చందాలు వేసుకొని ఎంతో కష్టపడి క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



ప్రశంసించారు. సోమవారం అయిలాపూర్ లో జరిగిన క్రికెట్ క్రీడాకారుల బహుమతులు ప్రదానోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి సామూహిక ప్రయత్నాలు గ్రామ ఐక్యతకు, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు.

అలాగే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని, కులంఉమతం అనే తేడాలు పక్కనబెట్టి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో గెలుపుఉఓటములను సమానంగా స్వీకరించి, క్రీడాస్ఫూర్తిని నిలబెట్టుకోవాలని కోరారు. యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవరుచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆకాంక్షించారు.

# దుక్కులతో ఎన్నో ప్రయోజనాలు

## చీడ పురుగులు, కలుపు నివారణ

## పంట వ్యర్థాలు సద్వినియోగం

దుక్కి దున్నడాన్ని రైతులు వృథా ఖర్చుగా భావిస్తుంటారు. దీంతో యాసంగి పంటల కోతల తర్వాత మళ్లీ వర్షాకాలం వచ్చే వరకు నేలను దుక్కి చేయకుండా వదిలేస్తుంటారు. కానీ.. వేసవి దుక్కుల వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని, కర్బన శాతం, నీటిని నిలుపుకొనే శక్తి పెరుగుతుందని నేరేడుచర్ల ఇన్‌చార్జి ఏఓ ప్రీతంకుమార్ సూచిస్తున్నారు.

**వేసవి దుక్కులు చేయకుంటే..**

వేసవి దుక్కులు దున్నకుంటే కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూసారం తగ్గడానికి కారణమవుతాయి. భూమిలోని లోతైన పొరల నుంచి కూడా తేమను తీసుకుంటూ, ఆవిరి రూపంలో బయటకు పంపుతాయి.

దీని వల్ల ముడి పోషకాల కొరత ఏర్పడి తర్వాత వేసే పంటలకు అత్యధిక మోతాదులో రసాయన ఎరువులు వాడాల్సి వస్తుంది. పంట కోత తర్వాత దుక్కి దున్నకుండా వదిలివేయడంతో వర్షాకాలం వచ్చిన తర్వాత భూమిని సిద్ధం చేసేందుకు ఆలస్యమవుతుంది. దీంతో పంటను సరైన సమయంలో విత్తుకోలేరు.

**వేసవి దుక్కులతో లాభాలివి..**



చీడపీడల నివారణ : వేసవి కాలంలో చీడ పురుగులు, తెగుళ్లను కలుగజేసే శిలీంధ్రాలు భూమిలో ఆశ్రయం పొందుతాయి. వేరుశనగ, చెరుకు, పండ్ల చెట్లను ఆశించే వేరు పురుగులు.. అపరాలు, పత్తి, కంది మొదలైన పంటలను ఆశించే పచ్చపురుగు, లద్దెపురుగు, బొంతపురుగు, దాసరి పురుగులు కోశస్థ దశలో భూమిలోనే ఉంటాయి.

తొలకరి వర్షాలు కురిసినప్పుడు రెక్క పురుగులు ప్యూపాల నుంచి బయటకు వచ్చి పంటలను ఆశించి నష్టపరుస్తాయి. వేసవిలో లోతు దుక్కులు చేయడం వల్ల నేలలో ఉన్న చీడపురుగుల కోశస్థ దశలు, గుడ్లు బయటపడి ఎండ వేడికి చనిపోతాయి.

**కలుపు నివారణ :** కలుపు మొక్కలు పంటకు ప్రత్యక్షంగా నష్టం కలిగించడంతోపాటు పరోక్షంగా చీడపీడలకు ఆశ్రయం ఇచ్చి, పంట నష్టానికి కారణమవుతాయి. వేసవి దుక్కులతో బహువార్షిక కలుపు మొక్కలైన తుంగ, గరిక, రెల్లదర్బ వంటివి నాశనమవుతాయి.

**నేలలో నీటి నిల్వ పెంపు :** వేసవి దుక్కులను వాలుకు అడ్డంగా చేసుకోవాలి. వాలు వెంట దున్నితే నేల కోతకు గురై సారవంతమైన మట్టి కొట్టుకుపోతుంది. వేసవి దుక్కులు చేసే ముందు పశువుల ఎరువు గానీ, కంపోస్టు గానీ, చెరువు మట్టి గానీ వెదజల్లితే భూమికి తేమను నిలుపుకొనే శక్తి పెరుగుతుంది.

**నేల గుల్లబారుతుంది :** వేసవి చేసినప్పుడు, ఆ తర్వాత తొలకరి వర్షాలకు దున్నినప్పుడు నేల గుల్లబారుతుంది. దాంతో మొక్కల వేర్లు బాగా విస్తరిస్తాయి. చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెందడంతోపాటు వానపాముల సంతతి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

**పంట అవశేషాల సద్వినియోగం :** లోతు దుక్కి దున్నినప్పుడు పంట అవశేషాలు, కలుపు మొక్కలు, పంటల నుంచి రాలిపడిన ఆకులు నేలలో కలిసి సేంద్రియ ఎరువుగా మారుతాయి. దీంతో నేలలో సేంద్రియ కర్బన శాతం, పోషక పదార్థాలు పెరిగే అవకాశం ఉంటుంది.

# ఆస్టర్ పూలకు మంచి డిమాండ్.!





బొకేలు, ఫంక్షన్లలో డెకరేషన్ కోసం ఉపయోగిస్తున్న సువాసనలు వెదజల్లే పూలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఒకప్పుడు కేవలం లిల్లీ, గులాబీ పూలను మాత్రమే డెకరేషన్లో వాడేవారు. ప్రస్తుతం అందంతో పాటు సువాసనలు వెదజల్లుతూ అందరినీ ఆకట్టుకుంటున్న పూలు జాబితాలోకి ఆస్టర్ పూలు కూడా వచ్చి చేరాయి. మార్కెట్లో ప్రస్తుతం వీటికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆరు బయట, పాలీ, గ్రీన్ హౌజ్ లు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. సాధారణంగా చల్లని వాతావరణంలో మాత్రమే పండే ఈ పంట తెలుగు రాష్ట్రాల్లో కూడా సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ మొక్క వేర్లు కూడా నేలపైనే ఉంటాయి. కాబట్టి.. నీటి ఎద్దడిని, అధిక వర్షాలను తట్టుకోలేదు. అయినప్పటికీ కొంతవరకు ఉష్ణోగ్రతను తట్టుకొని దిగుబడినిస్తుంది. ఈ పంట సాగు చేస్తున్న నేల ఎప్పటికీ తేమగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈ మొక్క రకం ఆధారంగా నాటిన 70-80 రోజులకే దిగుబడి మొదలవుతుంది.అధిక ఉష్ణోగ్రతను కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సౌకర్యం ఉంటే వేసవిలో కూడా సాగు చేయవచ్చు. ఆస్టర్లో పింక్, ఊదా, తెలుపు రంగు రకాల్లో పూలు ఉన్నాయి. అధిక దిగుబడితో పాటు ఆకర్షణీయంగా కనిపించే ముద్ద, పలుచని రకాల పూలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా.. రైతు లాభాలు పొందవచ్చు. సారవంతమైన అన్ని రకాల నేలల్లో ఈ సాగు చేపట్టవచ్చు. ప్రధానంగా నీరు ఇంకే ఎర్ర గరప నేలలు సాగుకు అనువుగా ఉంటాయి. ఈ సాగు చేపట్టాలనుకుంటే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నారు పోసుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు దిగుబడి వస్తుంది. మొక్క నాణ్యతతో ఉండాలంటే నారు దశలోనే జాగ్రత్తలు వహించాలి. ఎకరా చేనులో సాగు చేయాలంటే దాదాపు 1-1.5 కిలోల విత్తనం సరిపోతుంది. మొక్కలు-వరుసల మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించి విత్తుకోవాలి. ఈ సాగులో చీడల సమస్య కూడా పెద్దగా ఉండదు. ఈ పంట కాలం 4 నెలలు. దిగుబడి వస్తున్న కొద్దీ కోతలు చేపడుతుంటారు. ఒక పంటలో దాదాపు 10-15 కోతలు చేపట్టే అవకాశం ఉంటుంది. మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే దాదాపు ఎకరాకు 4-5 టన్నుల దిగుబడి సాధించవచ్చు.

# కాసుల పంట డ్రాగన్ ఫ్రూట్

## సాగు వివరాలు - ప్రభుత్వ ప్రోత్సాహం



కొత్త పంటలు సాగు చేస్తూ అధిక దిగుడులు సాధించడం కోసం తెలుగు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. మొదట్లో అధిక పెట్టుబడి అవుతున్నప్పటికీ రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతోన్న పంట ఇది. ఒక్కసారి నాటితే దాదాపు 15-20 ఏళ్లపాటు దిగుబడినివ్వడం, ఆశించిన దానికంటే ఎక్కువే ఆదాయం వస్తుండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ఉన్న పెద్ద సమస్యల్లా.. అధిక పెట్టుబడి. మొక్కలు, ఎరువులు, పోల్స్, ప్రధాన పొలం తయారీ, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, డ్రిప్, కూలీ ఖర్చులన్నీ కలిపి ఎకరాకు దాదాపు రూ.6 లక్షలకు పైనే ఖర్చవుతుంది. ఈ ఫ్రూట్లో అధిక రోగనిరోధక శక్తి ఉండటం, ఔషధాల తయారీలో ఉపయోగించడంతో ప్రస్తుతం మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. విదేశాల్లో పండించే ఈ పంటకు అనుకూలమైన నేలలు మన దేశంలో ఉండటం విశేషం. దీంతో పాటు విత్తిన ఏడాది లోపే దిగుబడి మొదలై ఎక్కువ రోజులు రైతు లాభపడవచ్చు. 20-30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, నేల %జూ౧% 5.5 నుంచి 7 వరకు ఉన్న నేలల్లో ఈ మొక్క బాగా పెరుగుతుంది.

**ఎకరాకు 4 టన్నుల దిగుబడి:**

రసాయన ఎరువులతో సేద్యం చేయడం కంటే, సేంద్రియ విధానంలో సాగు చేస్తే అధిక లాభాలు, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని అనుభవమున్న రైతులు అంటున్నారు. కేవలం మొదటి ఏడాది పెట్టుబడి పెడితే మళ్లీ మీకు పెద్దగా ఖర్చేమీ ఉండదు. ఈ మొక్కలు, పండ్లను జంతువులు తినవు. చీడపీడల బెడద తక్కువే. మార్కెట్లో ప్రస్తుతం కిలోకు ధర రూ.150-200 వరకు పలుకుతోంది. మేలైన సేద్యం చేపడితే ఒక్కసారి పంట కోసినప్పుడు ఎకరాకు 2-4- టన్నులకు పైనే దిగుబడి వస్తుంది. టన్నుకు దాదాపు రూ.1.5లక్షల పైనే ఆదాయం ఉంటుంది. నాటుకున్న రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నికర దిగుబడి తీసుకోవచ్చు.

**సాగు వివరాలు:**

ఇది తీగ మాదిరిగా పాకుతూ పెరుగుతుంది. కాబట్టి కొమ్మలు వాలిపోకుండా ఎకరాకు దాదాపు 500 సిమెంట్ పోల్స్ను 10ఐ7 ఫీట్ల దూరంతో నాటుకోవాలి. పోల్ పై ఓ రౌండ్ సిమెంట్ బిళ్లను అమర్చాలి. కొందరు రైతులు టైర్లను అమరుస్తున్నారు. దీని ద్వారా మొక్కకు వేడి ఎక్కువ తాకి, కాయ, కాండం కుళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో పోల్కు 4 మొక్కలు నాటుకోవాలి. అవి కిందికి వాలిపోకుండా.. తీగలు, ట్యూబ్లో గట్టిగా కట్టాలి.

**ప్రభుత్వ ప్రోత్సాహం:**

నీరు నిలువని సారవంతమైన అన్ని రకాల నేలలు, ప్రధానంగా ఇసుక నేలలు అనుకూలంగా ఉంటాయి. ఎంచుకున్న మొక్క రకాన్ని బట్టి ప్రతీ 15 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. డ్రిప్ విధానం ద్వారా నీటిని అందిస్తే మొక్కలకు సమృద్ధిగా నీరు అంది, ఏకరీతిన పెరుగుతాయి. ఎకరం భూమిలో దాదాపు 1,800-2వేల వరకు మొక్కలు నాటుకోవాలి. ఒక చెట్టు దాదాపు 40-50 పండ్లనిస్తుంది. ఒక్కో పండు 400-500 గ్రాములు ఉంటుంది. సాధారణంగా రకాన్ని బట్టి, జూన్ నుండి డిసెంబర్ వరకు నెలకు ఒక పంట చొప్పున వస్తుంది. ఇందులో తెలుపు, ఎరుపు రకాలుంటాయి.

చాలా వరకు కొనుగోలుదారులు ఎరుపు రకాన్ని ఇష్టపడుతుంటారు. రుచికి తియ్యగా, అధిక ఔషధ గుణాలుండటంతో కొనుగోళ్లు ఎక్కువ జరుగుతున్నాయి.

కాబట్టి మీ నేల స్వభావం, మార్కెటింగ్ చూసుకున్న తర్వాతే సాగు మొదలుపెట్టండి. ప్రస్తుతం దీని సాగుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతుకు కొంత వరకు ఆసరా అవుతోంది. నర్సరీల నుంచి మొక్కలు తెప్పించడం, గుంతలు తీయించడం, డ్రిప్ సౌకర్యం కల్పించడం వంటివి ప్రభుత్వమే చేస్తుంది. సాగుకు అధిక ఖర్చులు ఉండటంతో అర ఎకరానికి మాత్రమే రాయితీ ఇస్తుంది.

# పెటునియా పూల సాగు.!





పెటునియా ఎండాకాలంలో మాత్రమే పూసే వార్షిక మొక్క. కొన్ని రకాల పెటునియాలు బహు వార్షిక మొక్కలు. ఇది సొలనేసియా కుటుంబంలో చెందిన మొక్క. పెటునియా పూలు గరాటు ఆకారంలో ఉంటాయి. సంకరణ పద్ధతి ద్వారా వివిధ రకాల పూలు తయారు చేస్తారు. పెటునియా మొక్కలు బోర్డర్ మొక్కగా, కుండీలలో పెంచటానికి, వేలాడే పూల కుండీలలో వివిధ రకాలుగా పెంచవచ్చును. ట్రంపెట్ ఆకారంలో ఉన్న పెటునియా పూలు ఎండాకాలంలో ఫ్లవర్ బెడ్‌లలో, కిటికీలలో అలంకరణకు పెట్టి కుండీలలో పెంచుకోవచ్చు.

**రకాలు :** ల్కెమ్ ల్కెట్, రోజ్ స్టార్, షుగర్ డాడీ, కార్పెట్ సిరీస్, వేవ్ బ్లూ, ఫాంటసీ, మొదలగు రకాలు వివిధ రంగులలో, ఆకృతులలో పూలు వస్తాయి.

**వాతావరణం :** పెటూనియా మొక్కలు సూర్యకాంతి చానా అవసరం, సుమారుగా 5-6 గంటలు సూర్యకాంతి పడితే ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. నీడ ప్రాంతంలో పెంచితే తక్కువగా పూలు వస్తాయి.

**నేలలు :** మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం, నేల ఉదజని సూచిక 6-7 ఉంటే మొక్క బాగా పెరుగుతుంది. ఉదజని సూచిక 7 కన్నా తక్కువగా ఉంటే మొక్కలో ఇనుము లోపం తలెత్తుతుంది.

**ప్రవర్ధనము :** విత్తనం ద్వారా ప్రవర్ధనము : గ్రాండిఫ్లోర్ రకానికి చెందిన పెటూనియా మొక్కలను విత్తనం ద్వారా సాగుచేయవచ్చు. విత్తనం నాటడానికి ముందు నేలను బాగా దున్ను కోవాలి. దానికి కుళ్ళిన పశువుల ఎరువును కలుపుకొని నాటడానికి ఒక రోజు ముందు బాగా నీరు పెట్టాలి. 20-22% ఉష్ణోగ్రత వద్ద విత్తనం బాగా మొలకెత్తుతుంది. మొక్క వారం రోజుల వయసులో వేరు కుళు ళ్ళ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లేత కాండం మొక్కల ద్వారా ప్రవర్ధనము : సుమారు 3 ఇంచెస్ పొడవుగల లేత కాండం మొక్కలు కాండం చివర కొన నుండి తీసుకోవాలి. సగం పొడవున వరకు ఆకులను తీసివేయాలి. ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న మట్టి మిశ్రమంలో నాటుకోవాలి.

**నాటడం :** ఎప్పుడు అయితే కొమ్మకు 3 - 4 వరుసల ఆకులు వస్తాయో అప్పుడు వాటిని తీసి కుండీలలో నాటుకోవాలి. నాటడానికి ముందు కుండీలోని మట్టి మిశ్రమాన్ని పూర్తిగా తడిచేయాలి లేదా వివిధ ప్రదేశాలలో అలంకారం కోసం బెడ్డింగ్స్‌గా, బోర్డర్స్‌గా, గుంపులుగా ఈ మొక్కలను నాటుకోవచ్చు. ఎరువులు నాటడానికి ముందు నేలలో కుళ్ళిన పశువుల ఎరువును వేసుకోవాలి. నాటిన తరువాత 450 గ్రా. 10-10-10 ఎరువును చదరపు మీటరు వైశాల్యంలో ఉన్న నేలకి వేయాలి.

**నీటియాజమాన్యం :** పెటునియా మొక్క కొంత వరకు ఎండను తట్టుకుంటుంది. కానీ నేల రకాన్ని బట్టి, నేలలోని తేమ శాతాన్ని బట్టి వారానికి ఒక్క సారి కానీ, రెండు సార్లు కానీ నీటిని ఇవ్వాలి.

**తలలు తుంచడం :** మొక్క 15 సెంటీ మీటరు పొడవు పెరిగిన తరువాత తలలు తుంచడం చేయాలి. పెటునియాలలో తలలు తీయడం వల్ల శాఖీదు పెరుగుదల తగ్గి, పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి పూలు ఎక్కువగా వస్తాయి. ఎండిపోయిన పూలను తుంచివేయడం వలన కూడా కొత్త పూలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

**ప్రూనింగ్ :** ఎండాకాలం బాగా ముదిరిన తరువాత పెటునియా మొక్క కాండం బాగా పెరిగి వాటి చివరన పూలు వస్తాయి. ఇలాంటి సందర్భం లో కాండను ప్రూనింగ్ చేయడం ద్వారా ఎ క్కువగా పక్క కొమ్మలు వచ్చి ఎక్కువ పూలు పూస్తాయి.

# చేపలపెంపకానికి అనువైన జాతులు, వాటి యొక్క ప్రాముఖ్యత





ఇరు తెలుగురాష్ట్రాల్లోని గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజికాభివృద్ధికి "సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతి" ప్రాముఖ్యమైనదిగా భావించింది ప్రభుత్వం. దీనికి మత్స్యరంగాభివృద్ధి యొక్క పాత్ర ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో సుమారు ఐదులక్షల హెక్టార్ల పైబడివున్న నీటి విస్తీర్ణం మనదేశంలో అత్యధిక నీటి వనరులన్న రాష్ట్రాలలో తెలంగాణారాష్ట్రం ప్రస్తుతము మూడవస్థానంలో ఉన్నప్పటికీ ఆశించినంత ఉత్పత్తిని సాధించలేకపోతున్నాము.ప్రపంచ దేశాలలో మానవ ఆహార పోషక విలువల కొరతను అధిగమించడానికి అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం మత్స్యరంగం కావున మనప్రభుత్వం ఈ మత్స్యరంగాన్ని గుర్తించి దశ మరియు దిశను నిర్దేశించి, ఉపాధి కల్పనతోపాటు, అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి అందించి తనదైన పాత్ర రాష్ట్ర స్థూలఉత్పత్తిలో పోషిస్తూ ఉన్న నీటివనరుల ద్వారా అధిక మొత్తంలో ఉత్పత్తి సాధిస్తూ, ప్రస్తుతం ఎనిమిదవస్థానం నుండి ముందంజ వేసే దిశగా చైతన్య పరచడమే లక్ష్యసాధనగా కృషి చేయడమనేది శుభపరిణామం.

మన రాష్ట్ర మత్స్య ఉత్పత్తి మొదటిగా నదులు, రిజర్వాయర్లుల వలన అయితే రెండోది చెరువులు, కుంటలు, ట్యాంక్‌ల మీద ఆధారపడుతుంది. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులను సంఘటిత పరచి, మత్స్యకారులను, ఆక్వా రైతులను చైతన్యపరచి, మత్స్యరంగానికి అవసరమైన చెరువు నిర్మాణము. చేప పిల్లలు, నీటి యజమాన్యం, చేపల మేత, ఆరోగ్య పరిరక్షణ, మార్కెటింగ్ సదుపాయాలతో పాటు ఋణ సౌకర్యం, సంక్షేమ పథకాలు మరియు మౌలిక వసతులు కల్పించి అంతర్జాతీయ ప్రమాణాలతో సాగుచేసే ఇతర రాష్ట్రాలు, దేశాలకు దీటుగా మన రైతులను సాగులోను మరియు మార్కెటింగ్లోను సమాయాత్తపరచి అధిక లబ్ది చేకూరే విధంగా ఈ చిన్న ప్రయత్నం చేయడమైనది.

**చేపల సాగులో కార్ప్ చేపలు– సాగు పద్ధతులు :**

ప్రస్తుతం మంచినీటి చెరువులలో కట్ల, రోహు మరియు మ్రిగాల వంటి దేశీయ చేపలు, బంగారు తీగ, అమూర్ కార్ప్, గడ్డి చేప, వెండి చేప వంటి విదేశీ జాతి తెల్ల చేపలు పెంపకానికి అనువైన రకాలు. వీటి యొక్క పెరుగుదల ఎక్కువగా ఉండి రైతులకు మంచి ఆదాయాన్ని సమకూర్చుతాయి. ఇవేకాకుండా మార్పు, పంగాసియస్ వంటి క్యాట్ ఫిష్ రకాలు తిలాపియా మరియు మాంసాహార చేప అయినటువంటి కొరమీను కూడా మంచినీటిలో పెంచడానికి అనువైన రకాలు, చేపలే కాకుండా రొయ్య జాతులైనటువంటి స్కాంపి, వెనామి మరియు టైగర్ రొయ్యలను కూడా మంచినీటి చెరువులలో పెంచవచ్చు

**ముఖ్యమైన చేపల రకాలు :**

ఎ) బొచ్చె (లేబియో కట్ల): ఈ చేప నీటి పై భాగములో తిరుగాడుతూ సహజ ఆహారాన్ని మరియు అనుబంధ ఆహారాన్ని కూడా తీసుకుని 1 సంవత్సరకాలంలో, చెరువులలో 1 కిలో నుండి 2 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

బి) రోహు / శీలావతి (లేబియో రోహిటా) : ఈ చేపలు నీటి మధ్యభాగంలో ఈదుతూ సహజ మరియు అనుబంధ ఆహారాన్ని తీసుకొని మొదటి సంవత్సరకాలంలో 750 గ్రా., రెండవ సంవత్సరకాలంలో 2 కిలోల వరకు బరువు పెరుగుతాయి.

సి) మ్రిగాల / మోసు (సిర్రానస్ మ్రిగాల) : ఈ చేపలు చెరువు అడుగు భాగాన తిరుగుతూ అక్కడున్నటువంటి సేంద్రియ వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకుంటూ చెరువులలో రెండు సంవత్సరకాలంలో 3 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

డి) బంగారు తీగ (సిప్రినస్ కార్పియో) : బంగారు తీగ చేపలు 6 %--% 8 నెలల వరకు నీరు నిలువ ఉండు చిన్న నీటిపారుదల చెరువుల్లో పెంచుటకు అనుకూలంగా ఉంటాయి. 6 నెలల్లో ఇవి 1 కిలో బరువు పెరుగుతాయి.

ఇ) వెండి చేప చందున : ఈ చేపలు నీటి పైభాగంలో ఈదుతూ అచ్చట లభ్యమగు సహజ ఆహారాన్ని తీసుకుంటాయి. ఇవి సంవత్సరకాలంలో 2 కేజీల వరకు పెరుగుతాయి.

ఎఫ్) గడ్డి చేప (గ్రాస్ కట్టు : ఈ చేపలు చెరువులోని గడ్డిని, కలుపు మొక్కలను ఆహారంగా తీసుకొని చెరువుగట్ల వెంబడి మరియు చెరువులోని కలుపుమొక్కలను నియంత్రిస్తాయి. ఒక సంవత్సరకాలంలో 2-3 కిలోల బరువును కలిగి ఉంటాయి.

**చేపల పెంపకం పద్ధతులు :**

ఎ) సాంప్రదాయ పద్ధతి : ఇది చాలా ప్రాచీన పద్ధతి, సహజ సిద్ధముగా నీటి వనరులలో చేరిన చేపలను, కొన్ని నెలలు పెరిగిన తర్వాత, చెరువులో నీరు తగ్గినప్పుడు పట్టుకునే విధానము.

బి) విస్తృత పద్ధతి : సంప్రదాయ పద్ధతి కంటే మెరుగైనది. నీటి వనరులలో చేప పిల్లలను వదిలి. తర్వాత సంవత్సరాంతంలో నీరు తగ్గినప్పుడు చేపలను పట్టుకుంటారు.

సి) పాక్షిక సాంద్రత పద్ధతి : విస్తృత పద్ధతి కంటే మెరుగైనది. తక్కువ మోతాదులో ఎరువులు, కృత్రిమ ఆహారం ఇచ్చి చేపల దిగుబడిని పెంచవచ్చును. హెక్టారుకు 2,500-3,500 చేప పిల్లలను వదలవచ్చు. చేపల ఉత్పత్తిని దాదాపు రెట్టింపు లేదా 3 రెట్లు పెంచే అవకాశం కలదు. ఈపద్ధతిలో 2-4 టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చు. దాదాపు అన్ని చెరువులు, కుంటలు, చిన్న రిజర్వాయర్లను ఈ పద్ధతి కిందికి తేవచ్చును. సహజ నీటి వనరుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచినప్పుడు నీటి యాజమాన్యంపై రైతులకు ఎలాంటి అదుపు ఉండదు.

డి) సాంద్రత పద్ధతి : ప్రత్యేకంగా నిర్మించిన చెరువుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచుతారు. దీనిలో ఎక్కువ సంఖ్యలో చేప పిల్లలను వదిలి అధిక మొత్తంలో ఎరువులు, కృత్రిమ ఆహారము వినియోగిస్తారు. దాదాపు ఒక ఎకరానికి 5,000-8,000 వరకు చేపపిల్లలను వదలవచ్చును. ఈ పద్ధతిలో నీటి యాజమాన్యం, ఆహార యాజమాన్యం పూర్తిగా రైతు ఆధీనంలో ఉంటుంది. క్రమ పద్ధతిలో చెరువు యొక్క భౌతిక, రసాయనిక స్థితి, చేపల పెరుగుదల మరియు ఆరోగ్యం వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి హెక్టారునకు 5-9 టన్నుల వరకు దిగుబడిని సాధించవచ్చు. చేపల పెంపకంలో ఉపయోగించే చేప రకాల సంఖ్య, విధానాన్ని అనుసరించి ఈ క్రిందిరకాలైనటువంటి చేపల పెంపకం చేపట్టవచ్చును.

మోనో కల్చర్ : ఈ పద్ధతిలో ఒకే రకం చేపలను పెంచుతారు. సాధారణంగా మాంసాహారులైన చేపలు. ఈ విధానంలో పెంచబడతాయి. అంతేగాక తిలాపియ, రొయ్యలు మొదలైన వాటిలో ప్రత్యేకించి ఆడ, మగ జాతులను విడిగా పెంచే విధానం కూడా అమల్లో ఉంది.

పాలీకల్చర్ : ఈ విధానంలో చేపలతోపాటు మంచినీటి రొయ్యల వంటి ఇతర జాతులను కలిపి పెంచుతారు. దీని వలన అదనపు ఆదాయం పొందే వీలుంది. ఆహారంలో సాధారణంగా ఇచ్చే తవుడు, వేరుశనగ చెక్కతో పాటు రొయ్యలకు అదనంగా నత్తగుల్లల మాంసం, ఫిష్ మీల్ లేదా పెల్లేట్ మేతను ఆహారంగా ఇస్తారు.

మిశ్రమ జాతి చేపల పెంపకం : ఆహారం, స్థలం కోసం పోటీపడని అనేక చేప రకాలను ఈ విధానంలో పెంచుతారు. ఈ పద్ధతిలో చెరువులోని అన్ని స్థాయిల్లో గల ఆహారం పూర్తిగా వినియోగం అవుతుంది. చేపలు వదిలే ముందు చెరువు తయారీకి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువును ఎండ బెట్టాలి. తగు మోతాదులో సున్నం, సేంద్రియ ఎరువులు వాడాలి. కృత్రిమ ఆహారం 2-5% వరకు ఇవ్వవచ్చు. పెంపక విధానాలను అనుసరించి చేప పిల్లలను వదలవచ్చు. ఈ పద్ధతిలో 3, 4 లేదా 6 రకాల వరకు దేశీయ, విదేశీయ రకాల చేపలను కలిపి పెంచవచ్చును. దిగుబడి 5-7 టన్నులు వస్తుంది.

సమగ్ర పద్ధతి : ఈ పద్ధతిలో చేపల పెంపకం, ఇతర వ్యవసాయాధార ఉపాధులతో కలిపి దీని వలన పెట్టుబడులు తగ్గడమే కాక, సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించవచ్చు. రైతులు తమకు ఉన్న వనరుల నుండి అదనంగా ఆదాయం పొందుటకు ఈ పద్ధతి అనువైనది. ఈ పద్ధతి ద్వారా ఈ క్రింది పెంపకాలను చేపట్టవచ్చును.

1. వరి - చేపల పెంపకం
2. కోళ్ళు, బాతులు - చేపల పెంపకం
3. పశువులు (డైరీ) - చేపల పెంపకం
4. ఉద్యానవన - చేపల పెంపకం (లేదా) కాయకూరలు - చేపల పెంపకం

**వేసవిలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు.!**

మంచినీటి రొయ్యల పెంపకం : మంచినీటి రొయ్యల పెంపకమునకు 'మాక్రోబ్రేకియం రోజన్బర్గ్' అనువైన రకము. దీనినే స్కాంపి అని అంటారు. ఇది వేగముగా పెరిగి, ప్రతికూల పరిస్థితులను తట్టుకొనే శక్తిని కలిగి అన్ని మంచి నీటి వనరుల్లో పెంచుటకు అనుకూలమైన రకము. మంచినీటి రొయ్యల పెంపకము 1990 సంవత్సరములో మనదేశము లోను, 1994 సంవత్సరములో మన తెలుగు రాష్ట్రములలో మొదలైనది. 1994 సంవత్సరములో వచ్చిన తుఫాను, వరదలకు టైగర్రొయ్యలకు వైరస్వ్యాధి సోకటంతో రైతులందరు మంచినీటి రొయ్యలపెంపకంపై దృష్టి సారించడంతో దేశములోనే ఆంధ్రరాష్ట్రము మొదటి స్థానంలో నిలిచినది.

**పెంపకము:**

**స్టాకింగ్ :** పోస్టు లార్వాలను చల్లని వాతావరణములో స్టాకు చేయవలెను. పోస్టు లార్వాలను రవాణా చేయు డబ్బాల నీరు మరియు నర్సరీలలో నీటి యొక్క ఉష్ణోగ్రత మరియు పి.హెచ్. ముందుగా పరిశీలించి వాటి యొక్క వ్యత్యాసము ఎక్కువగా ఉంటే ఉష్ణోగ్రత మరియు పి. హెచ్.లకు నెమ్మదిగా అలవాటు (అక్లిమటైజేషన్) చేయాలి. స్టాకింగ్ సాంద్రత 25-50 పి.యల్./ఒక చ.మీ. వరకు చేయవచ్చును.

అనుబంధ ఆహారము : పోస్ట్ లార్వాకు నర్సరీలలో సహజసిద్ధమైన ఆహారము లభిస్తుంది. అయిన అనుబంధ ఆహారము (క్రంబుల్స్) రొయ్య పిల్లల శరీర బరువుకు సమాన పరిమాణములో మొదటివారము రోజులు, రోజుకు రెండు పర్యాయములు చొప్పున, తర్వాత శరీర బరువుకు 10 శాతము తగ్గకుండా మేత ఇవ్వాలి.

కొర్రమీను చేపల పెంపకము : మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపలైన బొచ్చే, శీలావతి, మోసు, బంగారుతీగ, గడ్డిచేప, వెండిచేప వంటి జాతులే కాకుండా, నల్లచేపలైన కొర్రమెను పెంపకానికి అనువైన రకము. కొర్రమీను జాతి చేపలను "మర్రేల్స్" అని అంటారు. ఇవి మాంసాహార చేపలు. వీటి యొక్క తల, పాముతలనుపోలి ఉంటుంది. కనుక వీటిని "స్నేక్హెడ్ఫిష్" అని కూడా అంటారు.

కొర్రమీనులో నాలుగు జాతులున్నాయి. వీ టిలో చన్నా మరులియస్, చన్నా స్ట్రయేటస్ పెం పకానికి అనువైన రకాలు.

ఈ జాతిచేపలలో అనుబంధ శ్వాసవయవాలు ఉండటం వలన ఇవి నీటి బయట కూడా తేమగా ఉంచి నట్లైతే గాలిని పీల్చుకొని కొద్దిరోజుల వరకు బ్రతికి ఉండగలవు. అందువలన వీటిని "గాలిపీల్చేచేపలు" అని కూడా అందురు. ఈ ప్రత్యేక లక్షణము వలన వీటిని బ్రతికుండంగానే మార్కెటు చేయవచ్చును. వీటియొక్క మాంసం రుచిగా ఉండటమే కాకుండా ముళ్ళు చాలా తక్కువగా ఉంటాయి.

కనుక వినియోగదారులు అమితంగా ఈస్టపడతారు. ఈ చేపలను 8 నుండి 10 నెలలు పెంచినట్లైతే, ఇవి సుమారు 750 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 3 నుండి 4 టన్నుల ఉత్పత్తి సాదించవచ్చును. చెరువు నీటిని తగ్గించి కొరమీను చేపలను లాగుడువలలు, తేలుడువలలు, విసురుడువలలు మరియు చేతితో పట్టుకోవచ్చును. వీటిధరకే.జి .కిరూ .400/-లవరకు ఉంటుంది.

పంగస్ చేపలపెంపకం: ఇది విదేశీ జాతికి చెందిన చేప. ఆక్వారైతులు మంచినీటిలో మరియు కేజ్లో "ఫంగస్" చేపల పెంపకముపై ఆసక్తి చూపుతున్నారు. అయితే పంగస్చేపల పెంపకము చేపట్టే రైతాంగానికి భారత ప్రభుత్వము కొన్నిమార్గదర్శకాలను జారీ చేసింది. సదరు మార్గదర్శకాలను ఆక్వారైతాంగం తుచ తప్పకుండా పాటించవలసి యున్నది.ఫంగస్ చేపలపెంపకయాజమాన్యం: ఏకజాతి సంవర్ధనము (మోనోకల్చర్) మరియు బహుళజాతి సంవర్ధనము (పాలికల్చర్) ద్వారా పెంపకము చేపట్టవచ్చు. అయితే ఏకజాతి సంవర్ధనము ద్వారా మనరాష్ట్రంలో ఆక్వారైతాంగం అధిక పంట దిగుబడి సాధించడం జరుగుతుంది. పంగస్చేపలపెంపకములో అనుసరణీయమైన యాజమాన్యపద్ధతులు గురించి పరిశీలిద్దాం.

తిలాపియా చేపల పెంపకము : ఈ మధ్య కాలములో భారతప్రభుత్వము "నైలు తిలాపియా" పెంపకానికి కూడా అనుమతి ఇవ్వడం జరిగినది. "తిలాపియా" ఆఫ్రికా దేశపు చేప, దీని శాస్త్రీయ నామము "ఒరియోక్రోమిస్నిలోటికస్" (నైల్తిలాపియా) ఇది ప్రపంచవ్యాప్తంగా ఆహారపు చేపగా గుర్తింపు పొందిన "అందరి చేప" (ఎవ్రిబడీస్ఫిష్), అన్నివర్గాల వారికి అందుబాటులో ఉండటం వలన దీనిని "ఆక్వాటిక్చికెన్"గా పరిగణిస్తారు.

నైలుతిలాపియా ఉష్ణమండల దేశాలలో బాగా పెరుగుతుంది. దీనిని పంజరాలు (కేజెస్), చెరువులు, ట్యాంకులలో సాగు చేయవచ్చు. ఇది సర్వభక్షకి, ప్లాంక్టాను, చిన్నచిన్న నీటి పురుగులు, క్రుళ్ళిన పదార్థాలను ఆహారముగా తీసుకుంటుంది. వీటిలో మగ చేపలు, ఆడచేపల కంటే వేగముగా పెరుగుతాయి. కనుక ఏకలింగ చేపలను (మగచేపలను) పెంచడము ద్వారా అధికోత్పత్తిని సాధించవచ్చును. ఆడ, మగచేపలను కలిపి పెంపకము చేపట్టినట్లయితే ఆడచేపలు పరిపక్వతకు వచ్చి గ్రుడ్లను విడుదల చేస్తాయి. పెరుగుదల తక్కువగా ఉంటుంది. కనుక రెండిరటిని కలిపి పెంపకము సాగించకూడదు.

పెంపక విధానము : తిలాపియా సాగు చేపట్టదలచిన రైతులు తప్పకుండా మత్స్యశాఖ వారికి దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకొనవలెను. తిలాపియా చేపలను చెరువులనుండి బయట సహజ నీటివనరులలోనికి ప్రవేశించకుండా, వరదల బారిన పడకుండా కట్టుదిట్టముగా పెంపకము సాగించాలి. కేవలం మగచేపలను లేదా వంధ్యత్వము గావించబడిన చేపల పెంపకము మాత్రమే చేపట్టవలెను. ఇటువంటి తిలాపియా చేపపిల్లలను, ప్రభుత్వము వారి అనుమతి పొందబడిన హేచరీలు, నర్సరీల నుండి మాత్రమే పొంది, పెంపకము చేపట్టవలెను. పెంపకపు చెరువు విస్తీర్ణము ఒక ఎకరంలో 5 (ఐదు) వేల చేపపిల్లలను వేసుకొని సాగుచేయవచ్చును.

జీవ పరిరక్షణ : తిలాపియా విదేశీ జాతి చేప. ఈ చేపలను మన సహజ నీటి వనరుల లోనికి ప్రవేశింపకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి. చెరువుచుట్టూ కంచె, పక్షుల బెడద లేకుండా వలఏర్పాటు, చెరువు చుట్టూ ఎత్తైన గట్లు, మురుగు నీటిని శుద్ధిచేసి వదలడం వంటి జీవపరిరక్షణ చర్యలు చేపట్టవలెను.

**రూప్చందు చేపల పెంపకము :**

మంచినీటిలో పెంచదగిన చేపజాతులలో తెల్ల చేపలైన కార్ప్తో పాటు రూపిందు్కూడా పెంపకానికి అనువైన రకము, రూప్చంద్జాతిచేపలను 'పాకు' అని అంటారు. ఇవి శాకాహార మరియు మాంసాహార రకపు చేపలు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా రూప్చంద, పాకు, రెడ్బెల్లీ, రెడ్పాంపేట్ అని పిలుస్తారు. శాస్త్రీయనామం పైరక్టస్రాకియో పోమస్. ఇది దక్షిణ అమెరికాలోని అమెజాన్ మరి యు ఒరినీకో నదులలో మొదటగా గుర్తించబడినది. ఈ చేపలుక నిపించడానికి ఫిరాణ చేపల పోలికలు ఉన్నప్పటికీ ఇది ఫిరాణ చేప మాత్రం కాదు. ఈ చేప ప్రత్యేక లక్షణము తీసుకున్న ఆహారాన్నికండరాల ద్వారా ప్రోటీన్గా మార్చుకుంటుంది. నీటి మధ్యస్థ భాగంలో నివసిస్తుంది.

పెంపకం : రూప్చంద్చేపలనుచిన్న నీటికుంటలు, కాలువలు, జలాశయాలు, ఆక్సిజన్తక్కువ ఉన్న మరియు లోతు తక్కువ ఉన్న నీటివనరులలో పెంచవచ్చును. వీటి పిల్లలు ఎక్కువగా మే-సెప్టెంబరు మధ్య దొరుకుతాయి. ఇవి సుమారు 2 %--% 4సెం.మీ. పొడవు ఉంటాయి. ఈ చేప హెక్టారుకు 6 వేల నుండి 10 వేల వరకు వేసి పెంచుకోవచ్చును. రూప్చంద్సాగులో అనుబంధ ఆహారంగా పెల్లెట్మేతను కూడా ఆహారంగా వాడవచ్చును. మేతను చెరువు అంత వెదజల్లడం లేదా సంచులలో ఉంచి చెరువులో అక్కడక్కడ ఉంచడం లేదా చెరువు నాలుగుమూలలలో మేతవేసి అలవాటు చేయడం వంటి పద్ధతుల ద్వారా మేతను ఇవ్వవచ్చును. సాగులో ప్రతి 2 నెలలకు కొంత నీటి మార్పిడి అవసరము. కార్పు చేపల మాదిరిగానే వీటితో కూడా నీటిగుణాల యాజమాన్యత చేసినచో సరిపోతుంది. ఈ చేపలను 8%--%10 నెలలు పెంచినట్లయితే, ఇవి సుమారు 850-1000 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 5 నుండి 6 టన్నుల ఉత్పత్తి సాధించవచ్చును. చెరువు నీటిని తగ్గించి రూప్చంద్చేపలను లాగుడు వలలు, విసురు వలలు మరియు చేతితో పట్టుకోవచ్చును.

**పొడవు బంగారుతీగ (అమూర్ కామన్ కార్ప్) పెంపకం :**

మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపలైన కార్ప్తోపాటు అమూర్ కార్ప్ కూడా పెంపకానికి అనువైన రకము, ఈ జాతి చేపలను "పొడుగు బంగారు తీగ చేప" అని అంటారు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా దీని అమూర్ కామన్ కార్ప్/ అమూర్ కార్ఫ్ అనిపిలుస్తారు. శాస్త్రీయనామం సిప్రినస్ కార్పియో హేమటోప్టేరస్. ఇది చైనా దేశంలోని అమూర్ నదిలోమొదటగా గుర్తించబడినది. మొదటగా ఈ చేపను ఏసియన్ కార్ప్ సెంటర్ వారు దీనిని డెవలప్ చేసి ప్రపంచానికి అందించారు.

మొట్టమొదటగా మనదేశంలో 2010 సంవత్సరంలో అమూర్ కార్ప్ చేపలను మేఘాలయలో హంగేరీ దేశం నుండి ప్రవేశపెట్టారు. ఈ చేపలురెండు జతల మీసాలను కలిగి ఉంటాయి.అమూర్ కార్ఫ్ చేపల పెంపకంలో ఉన్న ప్రయోజనాలను

పరిశీలిస్తే : వేగంగా పెరుగును (27% పేరుదలలో వేగం మాములు బంగారుతీగ కంటే) ఆలస్యంగా పక్వత చెంది మాములు బంగారు తీగవలే ఆహారపు అలవాటు కలిగి ఉండి కృత్రిమ ఆహారం కూడా తింటుంది. వ్యాధి నిరధక శక్తి ఎక్కువ మరియు మాములు బంగారుతీగ వలే శరీరం పొట్టగా ఉండక పొడవుగా ఉంటుంది

పెంపకం : ఈ రకపు చేపలను సర్వసాధారణంగా పాలి కల్చర్/ మోనో కల్చర్ చేపలపెంపకంలో వాడుకొని రైతులు మంచి లాభాలను పొందవచ్చును.

# తోటకూర సాగు -యాజమాన్య పద్ధతులు

తెలంగాణలో సుమారుగా 12173 హెక్టార్లలో ఆకు కూర పంటలు సాగవుతున్నాయి. సాలీన 1,21,730 టన్నుల దిగుబడి భిస్తున్నది. భారతీయ భోజనంలో ఏ ప్రాంతం వారైనా అత్యధిక పోషక విలువలు కలిగిన తోటకూరను తప్పని సరిగా వినియోగిస్తారు. సమీకృత పోషకాహారంలో భాగమైన లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు లభిస్తాయి. రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తారంగా తోటకూరను సాగుచేస్తారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని గోదావరి నదికి ఇరువైపులా సుమారు 13 మండలాల్లోని అనేక హెక్టార్లలో ఆకు కూరలు ముఖ్యంగా తోటకూర సాగవుతుంది. ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలు, కోస్తా జిల్లాల్లోని సముద్రతీరపు గరువు నేలల్లో రుచికరమైన తోటకూర భిస్తుంది.

వాతావరణం :వివిధ శీతోష్ణస్థితుల్లో పెంచడానికి అనువైనది. నీటి అవసరం పరిమితంగా ఉంటుంది. శీతాకాంలో మాత్రం 150 సెల్సియస్ ఉష్ణోగ్రత లోపు పెరుగుద సరిగా ఉండదు.

నేలలు :ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం పిహెచ్ 6 0 -7 0 మధ్య ఉన్న నేలలు సాగుకు అనుకూలం. బంక మట్టి నేలలు, ఇసుక నేలలు పనికి రావు. వర్షాకాంలో జూన్ నుండి డిసెంబరు వరకు, వేసవికాలంలో జనవరి నుండి మే వరకు సాగు చేసుకోవచ్చు.

రకాలు :సాధారణంగా కోస్తా జిల్లాలో తీర ప్రాంతంలో పండిరచే తోటకూర బాగా ఎత్తుగా ఎదిగి కాండంను కూడా కూరకు వినియోగించుకోవచ్చు. తోటకూర కాడలుగా పేరొందిన ఈ రకం ఇక్కడ విస్తారంగా సాగు చేస్తారు. ఆకుతోపాటు ఎత్తుగా ఎదిగిన కాడను వివిధ రకాలుగా మేళవించి వంటలు చేస్తారు. ఇక సాంప్రదాయకంగా దొరికే చిలకతోటకూర, కొయ్యతోటకూర ఒక సందర్భంలో ఎక్కడపడితే అక్కడ దొరుకుతుంది. వాణిజ్య పద్ధతిలో సాగుచేయడానికి అనేక హైబ్రీడ్ రకాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

ఆర్ఎన్ఎ 1 :ఈ రకంలో ఆకులు మరియు కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. దీనిలో విటమిన్ ఎ.సి లు అధికంగా ఉండడమే కాకుండా కాండం కూడా పీచు లేకుండా మృదువుగా ఉండి రుచికరంగా ఉంటుంది. నెల రోజుల్లో ఒక ఎకరాకు 6.7 టన్నుల దిగుబడిని ఇస్తుంది. మొదటికోత విత్తిన 15 -20 రోజులకు వస్తుంది. కోసిన తరువాత శాఖలు బాగా విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ మరియు వేసవికాంలో పండించేందుకు అనువైనది.

కో 01- 02 :కో 01లో ఆకు మరియు కాండం లావుగా ఉండి ఎకరానికి 3 నుండి 5 టన్నుల దిగుబడిని 25 రోజుల్లో ఇస్తుంది. ఆకు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా నల్లగా ఉంటాయి. ఆకులు కోలగా ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరాకు 4.5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

పూసాచోటి చౌలై : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కోత రకం.

పూసాబడి చౌలై : మొక్కలు పొడవుగా, కాండం లావుగా లేతగా ఉండి, ఆకు పెద్దవిగా ఉంటాయి.

సిరికూర : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరానికి 4 %--% 5 టన్నుల దిగుబడి వస్తుంది.

నేల తయారీ :నాలు గైదు సార్లు దుక్కి దున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువు ఎరువును వేయాలి. మడులను బాగా చదును చేసుకోవాలి.

విత్తనాలు వేసే విధానం :2ఐ1.5 మీటర్ల మడులో పలచగా విత్తుకోవాలి. ఎకరాకు 800 గ్రా. విత్తనం అవసరమవుతుంది. విత్తనంతో పాటు 10 రెట్లు సన్నటి ఇసుకను కలిపి వేయాలి. నారుమడిలో పోసుకుని 20ఐ20 సెం.మీ దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే ఎకరాకు ఒక కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే రెండు కిలోలు కావాలి.

నీటి యాజమాన్యం :భూమిలోని తేమను బట్టి 7-10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 -6 రోజుకు ఒక తడిని ఇవ్వాలి. కోస్తా జిల్లాలో నీరు భూమి ఉపరితలం పైననే తక్కువ లోతులో లభించడంతో నీటిని బుడ్లు (మట్టి కుండల)తో వెదజల్లుతారు. ఈ తరహా నీటి యాజమాన్యం వల్ల మొక్క మొలచిన నాటినుండి పంట కోతకు వచ్చే వరకు మొక్క ఏపుగా ఎదుగుతుంది.

దిగుబడి :తోటకూర రెండు రకాలుగా సాగు చేస్తారు. అవి 1. కోతరకం, 2. వేళ్ళతో సహా పీకే రకం. కోత రకాల్లో విత్తిన 25 రోజులకు మొదటిసారిగా కోసుకోవచ్చు. తరువాత 7 లేక 15 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజుల వరకు 4.5 టన్ను దిగుబడి తీసుకోవచ్చు. మొక్కను వేర్లతో సహా పీకి కట్టకట్టే రకాల్లో మూడు టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

అంతర పంటగా :గరువు నేలల్లో వేసే వరి పంటలో తోటకూరను వరుస మధ్యలోనూ, గట్లపైన వేస్తారు. అదేవిధంగా వేరుశెనగ పైరులో కూడా అంతర పంటగా సాగు చేస్తారు. పెరటిదొడ్లో రసాయన ఎరువులు లేకుండా తోటకూరను విత్తుకొని, పశువుల ఎరువు, సేంద్రియ ఎరువు, బయోఉత్పత్తుల సహాయంతో ఇంటికి కావలసిన ఆరోగ్యకరమైన, రుచికరమైన తోటకూరను పండిరచుకోవచ్చు.

సస్యరక్షణ : తోటకూరకు ప్రధానంగా రెండు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. అవి..

తెల్ల మచ్చ తెగులు , 2. ఆకు తినే గొంగళి పురుగు

తెల్ల మచ్చ తెగులు :ఆకు అడుగుభాగానతెల్లటి బుడిపెలు వంటివి ఏర్పడతాయి. ఆకు పై భాగాన లేత పసుపురంగు మచ్చలు ఏర్పడి పండుబారి



పోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకు అడుగు భాగం తడిచేలా చూడాలి. ఆకును తినే గొంగళి పురుగు, చిన్న, పెద్దవి ఆకును తినివేసి చిల్లులు చేస్తాయి. అందువల్ల మార్కెట్‌లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చేసిన తరువాత కనీసం 10 రోజుల తరువాత ఆకును కోసుకోవాలి.

ఆకు తినే గొంగళి పురుగు :చిన్న, పెద్ద పురుగు, ఆకును కొరికి వేయడం వల్ల ఆకు పనికి రాకుండా పోవడమేకాక మార్కెట్లో సరైన రేటు రాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తరువాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకు కోయాలి.

# బ్రెస్ట్ క్యాన్సరా భయం వద్దు

**ఈరోజుల్లో బ్రెస్ట్ క్యాన్సర్? అనే మాట బాగా వినిపిస్తోంది. దాదాపు ప్రతి యాభై మందిలో ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్? ఉంటోందని సర్వేలు చెప్తున్నాయి. అది ఒక్కసారి వచ్చిందంటే.. శారీరకంగానే కాదు, మానసికంగానూ దెబ్బతీస్తుంది. వెంటనే కనుక్కుని ట్రీట్?మెంట్ చేయించుకోవాలి అంటున్నారు డాక్టర్లు. కానీ, దాని లక్షణాలు కనిపెట్టడంలోనే పెద్ద చిక్కుంది. కొంతమందిలో అసలు లక్షణాలే కనిపించవు అంటున్నారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి? దీని లక్షణాలను ఎలా గుర్తించాలి?ఏమేం ట్రీట్?మెంట్?లు ఉంటాయి? వంటి ప్రశ్నలకు డాక్టర్. పాలంకి సత్య దత్తాత్రేయ ఈ విధంగా జవాబిచ్చారు. అవేంటో ఆయన మాటల్లోనే... బ్రెస్ట్ క్యాన్సర్ అనేది క్యాన్సర్లలో ఒక రకం. రొమ్ములో ఉండే కణాలు కంట్రోల్ లేకుండా విపరీతంగా పెరిగిపోయే స్థితిని బ్రెస్ట్ క్యాన్సర్ అంటారు.**



ఈ క్యాన్సర్? కణాలు పెరగడం అనేది ఒకవైపు రొమ్ములో లేదా రెండింటిలో మొదలుకావచ్చు. ఇది ఎక్కువగా ఆడవాళ్లలో వస్తుంది. కొన్నిసార్లు మగవాళ్లకు కూడా రావొచ్చు.

**నాలుగు స్టేజ్‌లు**

క్యాన్సర్ ఏ స్టేజీలో ఉందో తెలిస్తే ఏ ట్రీట్?మెంట్? ఇవ్వాలనేది క్లారిటీ వస్తుంది. కాబట్టి ఎవరికైనా బ్రెస్ట్? క్యాన్సర్? ఉందని తెలిస్తే, అది శరీరంలో ఏ స్టేజీలో ఉందో టెస్ట్ చేస్తారు. మామూలుగా ఇందులో నాలుగు స్టేజ్?లు ఉంటాయి. రూల్ ప్రకారం, క్యాన్సర్ కణాల సంఖ్య తగ్గించడం, వ్యాప్తిని అడ్డుకోవడం చేస్తారు. మరీ ఎక్కువగా ఉంటే నాలుగో స్టేజ్? అని అర్థం. అప్పుడు అది మిగతా అవయవాలకు కూడా వ్యాపిస్తుంది.

**వయసు పెరిగేకొద్దీ..**

బ్రెస్ట్ క్యాన్సర్? అనేది ఒకసారి వచ్చిందంటే, వయసుతోపాటు సమస్య కూడా పెరుగుతుంది. అయితే, 45 లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న ఆడవాళ్లలోనే 80 శాతం ఈ సమస్య కనిపిస్తుంది. వాళ్లలో 69? శాతం రిస్క్? కూడా ఎక్కువే. అలాగే, 65 లేదా ఆపైబడిన వారిలో 40 శాతం ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. వీళ్లలో అయితే, 43 మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటోంది. 60-70 వయసున్న వాళ్లలో 29 మందిలో ఒకరికి, 70 పైబడిన వాళ్లలో అయితే 26 మందిలో ఒకరికి బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్? ఉంటుంది.

**ఈ లక్షణాలు ఉంటే..**

బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినవాళ్లలో లక్షణాలు అందరికీ ఒకేలా ఉండవు. అలాగే కొంతమందికి అసలు లక్షణాలే కనిపించవు. లక్షణాలు ఉన్నవాళ్లలో ముఖ్యంగా కనిపించేవి ఏంటంటే.. రొమ్ములో లేదా చంక కింద (లంప్) గడ్డ ఏర్పడుతుంది.

రొమ్ము గట్టిగా ఉండడం, రొమ్ము భాగంలో ఎక్కడైనా వాపు కనిపిస్తే అది బ్రెస్ట్ క్యాన్సర్? లక్షణం. ఇరిటేషన్, రొమ్ము భాగంలో సొట్ట పడడం, రొమ్ము లేదా చనుమొన దగ్గర ఎర్రగా మారడం, లేదా పొరలాగా కనిపించడం వంటివి.

చనుమొన (నిపుల్) భాగంలో నొప్పి, పాలు కాకుండా ఏదైనా ద్రవం లేదా రక్తం కారడం. బ్రెస్ట్ సైజ్, ఆకారంలో తేడాలు కనిపిస్తే అనుమానించాల్సిందే.బ్రెస్ట్? భాగంలో ఎక్కడైనా నొప్పిగా అనిపిస్తే క్యాన్సర్? లక్షణం అని గుర్తించాలి. కొన్ని పరిస్థితులను బట్టి ఈ లక్షణాలు క్యాన్సర్? లేని వాళ్లలోనూ కనిపించే అవకాశం ఉంది. అయితే, ఈ లక్షణాలు కనిపించినంత మాత్రానబ్రెస్ట్ క్యాన్సర్ ఉండాలని లేదు. కాబట్టి డాక్టర్? దగ్గరకి వెళ్లి సమస్య ఏంటో తెలుసుకుంటే బెటర్.

**టెస్ట్‌లు – ట్రీట్‌మెంట్‌లు**

బ్రెస్ట్ క్యాన్సర్ కొన్నిసార్లు మాత్రమే లక్షణాలు చూపించాక క్యాన్సర్ వస్తుంది. ఎక్కువశాతం లక్షణాలు ఉండవు. అందువల్ల రెగ్యులర్ బ్రెస్ట్‌క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ముఖ్యం. అయితే టెస్టుల్లో కొన్ని రకాలున్నాయి. వాటిలో మమ్మోగ్రామ్, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, బ్రెస్ట్ ఎం.ఆర్?.ఐ చేస్తారు. వాటితోపాటు క్యాన్సర్ కణాల మీద ఉన్న వేర్వేరు రిసెప్టార్లను కనిపెట్టేందుకు బయాప్సీ టెస్ట్ కూడా చేస్తారు. ట్రీట్?మెంట్ల విషయానికొస్తే.. సర్జరీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ ట్రీట్‌మెంట్‌లు చేస్తారు. వీటిని రేడియాలజిస్ట్, పాతాలజిస్ట్‌లు కలిసి పని చేస్తారు. ఇందులో కూడా రకరకాల ట్రీట్‌మెంట్‌లు ఉన్నాయి. దీన్ని మల్టీ డిసిప్లినరీ టీమ్ అంటారు. క్యాన్సర్ గడ్డలు చిన్నగా ఉన్నప్పటికీ త్వరగా పెరుగుతాయి. కొన్ని పెద్దగా ఉన్నా, నిదానంగా పెరుగుతాయి. వీటికి ట్రీట్‌మె ంట్ చేయాలంటే కొన్ని అంశాలు పరిశీలించాలి. అవేంటం టే...ట్యూమర్ (క్యాన్సర్‌గడ్డ) సబ్ టైప్‌లో ఉండడం, దానిపై హార్మోన్ రిసెప్టార్ల స్థితి, హెఇఆర్2, నోడల్ స్టేటస్‌లను బట్టి ఉం టుంది. తర్వాత ట్యూమర్ స్టేజ్?ని బట్టి ట్రీట్‌మెంట్ ఇస్తారు. అవసరమైతే ఆంకోటైప్ డిఎక్స్ లేదా మామ్మా ప్రింట్ అనే స్పెషల్ టెస్ట్ చేస్తారు. పేషెంట్ వయసు, హెల్త్, మెనోపాజల్ స్థితి వంటివి చూసి ట్రీట్‌మెంట్ ఇస్తారు. జన్యుపరంగా వచ్చినవైతే వాటి పరిస్థితి చూసి ట్రీట్?మెంట్? చేస్తారు.

**సర్జరీలే ఎక్కువ**

ఎక్కువశాతం ఆడవాళ్లు బ్రెస్ట్ క్యాన్సర్?కి సర్జరీ చేయించుకుంటారు. వాటిలో కూడా రకాలున్నాయి. అయితే, పేషెంట్ పరిస్థితులు, కొన్ని వేరే కారణాల రీత్యా ట్రీట్?మెంట్ ఇస్తారు. వాటిలో బ్రెస్ట్ కన్జర్వింగ్ సర్జరీ లేదా మాస్టెక్టమీ ట్రీట్?మెంట్?లో క్యాన్సర్?ని వీలైనంతవరకు తొలగిస్తారు. మరో పద్ధతిలో చేతి కింద ఉన్న లింఫ్? నోడ్స్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు యాక్జిలరీ లింఫ్ నోడ్ డిసెక్షన్ చేస్తారు. బ్రెస్ట్ రీకన్?స్ట్రక్షన్? ట్రీట్?మెంట్?లో క్యాన్సర్ తొలగించి, రొమ్ము ఆకారాన్ని తిరిగి మామూలు స్థితికి తెస్తారు. చివరిగా పల్లేటివ్ ఇంటెంట్?లో అడ్వాన్స్?డ్? సింప్టమ్స్?, అంటే లక్షణాల నుంచి కొంత ఉపశమనాన్ని ఇస్తారు.

**రిస్క్ ఎప్పుడంటే..**

బ్రెస్ట్ బయాప్సీ చేసినప్పుడు లోబ్యులార్ కార్సినోమా ఇన్ సిటు (ఎల్?సిఐఎస్) లేదా బ్రెస్ట్?లో కణాలు లేదా కణజాలం ఎక్కువగా ఉండడం (హైపర్ ప్లేసియా) వల్ల రిస్క్ పెరుగుతుంది. ఫ్యామిలీ హిస్టరీలో తల్లి, సోదరి, కూతురు ఉంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. యంగ్ ఏజ్?లో వస్తే, రిస్క్ కూడా ఎక్కువే. అయినప్పటికీ, ఫ్యామిలీ హిస్టరీ లేకున్నా ఎఫెక్ట్ అవుతున్నారు చాలామంది. రేడియేషన్?కి ఎక్స్?పోజ్ అవ్వడం వల్ల వచ్చే ఛాన్స్ ఉంది. చిన్నప్పుడు లేదా యంగ్ ఏజ్?లో రేడియేషన్ ట్రీట్?మెంట్ తీసుకుని ఉంటే బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్ ఎక్కువ అవుతుంది. ఒబేసిటీ ఉన్నా, పెద్ద వయసులో లేదా 30 ఏండ్లు దాటాక మొదటి కాన్పు జరిగిన వాళ్లకు, పదకొండేండ్ల వయసులో పీరియడ్స్ రావడం మొదలయినా, మెనోపాజ్ మొదట్లో రిస్క్ ఎక్కువ. ఎక్కువసార్లు ప్రెగ్నెంట్ అయినవాళ్లతో పోలిస్తే అసలు ప్రెగ్నెంట్ కాకుండా ఉన్నవాళ్లకు రిస్క్. పోస్ట్ మెనోపాజల్ హార్మోన్ థెరపీ చేయించుకుంటున్న వాళ్లు, వాటికి హార్మోన్? టాబ్లెట్స్ వాడేవాళ్లలో ఎక్కువ. మెడికేషన్స్ ఆపేస్తే రిస్క్ తగ్గుతుంది. సర్వైవల్ రేట్ చూస్తే, మొదటి రెండు స్టేజ్?ల్లో 90 పైనే ఉంది. మూడో స్టేజ్?లో 70 శాతం, చివరి స్టేజ్?లో 20 శాతం మాత్రమే ఉంది. కాబట్టి, ఒక్కమాటలో చెప్పాలంటే... ఒక పొలంలో అన్నీ మంచి మొక్కలే ఉండవు. పంటను పాడు చేసే పిచ్చి మొక్కలు కూడా పెరుగుతుంటాయి. వాటిని గుర్తించి వెంటనే పెరికివేయకపోతే, పంటకే నష్టం. బ్రెస్ట్ క్యాన్సర్? కూడా అలాంటిదే. ఒక్కసారి క్యాన్సర్ కణాలు పెరిగితే వాటిని తీసేసే ప్రయత్నం చేయాలి. లేదంటే అది మిగతా భాగాలకు వ్యాపించి, ప్రాణాలకే ముప్పు తెస్తుంది.

డాక్టర్‌తో పనిలేకుండా..

డాక్టర్? దగ్గరికి వెళ్లకుండా బ్రెస్ట్ క్యాన్సర్ ఉందో లేదో బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ (బిఎస్?ఇ) ద్వారా తెలుసుకోవచ్చు. ఇది ఒక కామన్ స్క్రీనింగ్ మెథడ్. దీన్ని ఎవరైనా స్వయంగా టెస్ట్ చేసుకోవచ్చు. ఏం చేయాలంటే... రెండు రొమ్ము భాగాల్లో చేత్తో టచ్ చేసినప్పుడు గడ్డ (లంప్స్), వాపు, ఆకారంలో మార్పు ఉంటే అనుమానించాలి. అంతేకాకుండా, ఈ మెథడ్?లో ఏడు రకాల స్టెప్స్ ఉంటాయి. అవేంటంటే... పొజిషన్స్, పెరీమీటర్, పాల్పిటేషన్, ప్రెజర్, ప్యాటర్న్, ప్రాక్టీస్, ప్లానింగ్. ట్రీట్?మెంట్? చేయాలంటే రెగ్యులర్?గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది అవసరం. మొదటి రెండు స్టేజ్?ల్లో తెలిస్తే ట్రీట్?మెంట్ చేయడం ఈజీ అవుతుంది. రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా ఈ ముప్పును తగ్గించొచ్చు.

**రిస్క్ తగ్గించాలంటే..**

వయసు పైబడడం లేదా జన్యుపరంగా వచ్చినా కూడా రిస్క్ తగ్గించొచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే చాలా మార్గాలు ఉన్నాయి. అవేంటంటే... శరీర బరువు వయసుకు తగ్గట్టు ఉంచుకోవాలి. ఫిజికల్? యాక్టివిటీలు ఎక్కువగా చేయాలి. ఆల్కహాల్ తాగడం మానేయాలి లేదా మోతాదు అయినా తగ్గించాలి. పసిపిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కూడా రిస్క్ తగ్గుతుంది. ఒకవేళ ఫ్యామిలీ హిస్టరీలో ఉండి ఆ వ్యక్తికి ఎఫెక్ట్? అయి ఉంటే, జీన్స్ ఉన్నాయేమో చూడాలి.

ఏదేమయినా ఈ సమస్య నుంచి బయటపడాలంటే హెల్దీగా ఉండాలి. అప్పుడే రిస్క్? తగ్గుతుంది. ఎంత త్వరగా కనుక్కుని, ట్రీట్?మెంట్ తీసుకుంటే అంత బాగా నయం అవుతుంది. ట్రీట్?మెంట్?లో సర్జరీ, రేడియేషన్, మెడికేషన్స్? మొదట్లోనే ట్రీట్?మెంట్ స్టార్ట్ చేయొచ్చు. 'ది అమెరికన్ క్యాన్సర్ సొసైటీ' (ఎసిఎస్) రిపోర్ట్స్ ప్రకారం, మొదట్లోనే ట్రీట్మెంట్ చేయించుకున్నవాళ్లు ఐదేండ్లు, అంతకంటే ఎక్కువకాలం బతికినట్టు చెప్తున్నాయి. అయితే, చివరి స్టేజ్‌లో అయితే ఎక్కువకాలం ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వస్తుంది.

# మధుమేహం యొక్క క్రూరమైన ప్రభావాలు ఇవి, సమయానికి వీటిని నియంత్రించకపోతే ప్రాణాంతకమే..





నియంత్రణ లేని లేదా సరిగా నిర్వహించబడని, మధుమేహం మీ ఆరోగ్యం యొక్క వివిధ అంశాలపై అనేక హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. డయాబెటిస్‌లో వివిధ రకాలు ఉన్నాయి, వీటిలో టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ మరియు జెస్టేషనల్ డయాబెటిస్ ఉన్నాయి. మధుమేహాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం చాలా ముఖ్యం. డయాబెటిస్ మీకు హాని కలిగించే (బ్రూటల్ ఎఫెక్ట్స్ ఆఫ్ డయాబెటిస్) 10 విషయాలు ఇక్కడ ఉన్నాయి. గుండె సమస్యలు మధుమేహం గుండెపోటు, స్ట్రోక్ మరియు పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధి వంటి హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు రక్త నాళాలను దెబ్బతీస్తాయి మరియు ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి, ధమనుల సంకుచితం మరియు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. నరాల నష్టం (నరాలవ్యాధి) రక్తంలో అధిక చక్కెర స్థాయిలకు దీర్ఘకాలిక బహిర్గతం నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది, సాధారణంగా చేతులు మరియు కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు మరియు నొప్పి వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని డయాబెటిక్ న్యూరోపతి అంటారు. మీ లైంగిక శక్తి పెంచుకోవడానికి.. ఆనందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బీట్ రూట్, గుమ్మడి గింజలతో పాటు మరో 3 ఫుడ్స్ మూత్రపిండాల నష్టం (నెఫ్రోపతి) మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణం. కాలక్రమేణా, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మూత్రపిండాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తాయి, శరీరం నుండి వ్యర్థాలను మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి పురోగమిస్తుంది మరియు చివరికి డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి అవసరమవుతుంది. వేడి నీళ్లు చల్లటి నీళ్లు.. బరువు తగ్గడానికి ఏది బెటర్ అంటే? కంటి సమస్యలు (రెటినోపతి) డయాబెటిస్ రెటీనాలోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది, ఇది డయాబెటిక్ రెటినోపతి అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది దృష్టి సమస్యలను కలిగిస్తుంది మరియు చికిత్స చేయకుండా వదిలేస్తే, తీవ్రమైన దృష్టి నష్టం లేదా అంధత్వానికి కూడా దారితీస్తుంది. పాదాల సమస్యలు మధుమేహం వలన పాదాలలో రక్త ప్రసరణ సరిగా జరగదు మరియు నరాల దెబ్బతింటుంది, దీని వలన వ్యక్తులు పాదాల పుండ్లు, ఇన్ఫెక్షన్లు మరియు నెమ్మదిగా గాయం నయం అయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన సందర్భాల్లో, ఇది పాదం లేదా కాలు యొక్క విచ్ఛేదనానికి దారితీస్తుంది. చర్మ పరిస్థితి పొడి



చర్మం, ఫంగల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, దురద మరియు నెమ్మదిగా గాయం నయం చేయడం వంటి వివిధ చర్మ సమస్యలకు మధుమేహం దారితీస్తుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు బ్యాక్టీరియా మరియు శిలీంధ్రాల పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తాయి. సంక్రమణ ప్రమాదం పెరిగింది మధుమేహం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది, వ్యక్తులు ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది. మధుమేహం ఉన్నవారిలో సాధారణ అంటువ్యాధులు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు మరియు పునరావృతమయ్యే ఈస్ట్ ఇన్ఫెక్షన్లు. నోటి సమస్యలు మధుమేహం చిగుళ్ల వ్యాధి (పీరియాడోంటిటిస్) మరియు దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తాయి మరియు నోటి ఇన్ఫెక్షన్లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్య సమస్యలు డయాబెటిస్ డిప్రెషన్ మరియు యాంగ్జయిటీ వంటి మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితిని నిర్వహించడం మానసికంగా సవాలుగా ఉంటుంది మరియు ఒక వ్యక్తి యొక్క మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. (నిరాకరణ: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం ఇంటి నివారణలు మరియు సాధారణ సమాచారంపై ఆధారపడి ఉంటుంది. దానిని స్వీకరించే ముందు తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. తెలుగు బోల్డ్ స్కై దీనిని ధృవీకరించలేదు.)

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం.. డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

**చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.**





శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు. ఈ మూడు పనులు క్రమపద్దతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి. ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్థాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.

# బిగ్ అప్‌డేట్.. ఇక మొబైల్‌లో చూపించే రైల్వే టికెట్లు చెల్లవు.. రైల్వే కీలక నిర్ణయం



ప్రయాణికుల టికెట్లను తనిఖీ చేస్తున్న సమయంలో టికెట్ ఇన్స్పెక్టర్ కు టిక్కెట్లపై అనుమానం వచ్చింది. తరువాత టిక్కెట్లను పరిశీలించినప్పుడు అన్ని టిక్కెట్లు ఏఐ ఉపయోగించి రూపొందించినట్లు వెల్లడైంది.
ఈ సంఘటన తర్వాత రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో.. పెరుగుతున్న డిజిటల్ మోసాన్ని అరికట్టే లక్ష్యంతో నిర్ణయాత్మక చర్యలో భాగంగా రిజర్వ్ చేయని టిక్కెట్లను ఎలా ధృవీకరించాలో గణనీయంగా మార్చే కొత్త నియమాన్ని భారత రైల్వే ప్రవేశపెట్టింది. ఇటీవలి అప్‌డేట్‌లో భాగంగా ప్రయాణికులు ఇకపై తమ ఫోన్‌లలో రిజర్వ్ చేయని టిక్కెట్లను చూపించడంపై మాత్రమే ఆధారపడకూడదని భారతీయ రైల్వేలు ఒక నియమాన్ని రూపొందించాయి. బదులుగా, టికెట్ భౌతిక ప్రింటౌట్ ఇప్పుడు తప్పనిసరి. టెక్నాలజీ దుర్వినియోగం ద్వారా దోపిడీకి గురవుతున్న లొసుగులను మూసివేయడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక అడుగు. భారత రైల్వేలు చేసిన కొత్త టికెటింగ్ నిబంధనల మార్పుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.అయితే రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్‌లలో రైలు టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రయాణించడానికి ఈ సౌకర్యం అమలులో ఉంది. ఇది టికెట్ కౌంటర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండటాన్ని నివారించింది. రైల్వే స్టేషన్‌కు తొందరపడి వచ్చే ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉంది. అయితే భారతీయ రైల్వేలు ఇప్పుడు ఈ విధానాన్ని నిషేధించాయి. అంటే, రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ రైలు టిక్కెట్ల ఫోటోకాపీని తీసుకొని రైలులో ప్రయాణించాలని భారతీయ రైల్వేలు సూచించాయి. ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకున్నారో తెలుసుకుందాం.
దేశంలో పెరుగుతున్న డిజిటల్ మోసాలను అరికట్టడానికి భారత రైల్వే ఈ కొత్త నియమాన్ని ప్రవేశపెట్టినట్లు సమాచారం. ఇటీవల జైపూర్‌లో రైలులో ప్రయాణించే విద్యార్థుల ప్రయాణ టిక్కెట్లను టికెట్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేస్తున్నాడు. ఆ సమయంలో విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లలో కలిగి ఉన్న అన్ని టిక్కెట్లు నిజమైన టిక్కెట్లుగా కనిపించాయి.
ప్రయాణికుల టికెట్లను తనిఖీ చేస్తున్న సమయంలో టికెట్ ఇన్స్పెక్టర్ కు టిక్కెట్లపై అనుమానం వచ్చింది. తరువాత టిక్కెట్లను పరిశీలించినప్పుడు అన్ని టిక్కెట్లు ఏఐ ఉపయోగించి రూపొందించినట్లు వెల్లడైంది.
ఈ సంఘటన తర్వాత రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ రైలు టిక్కెట్లను మొబైల్ ఫోన్లలో చూపించకుండా తమ చేతుల్లోనే ఉంచుకోవాలని ఆదేశించారు.

మీ దగ్గర రైలు టిక్కెట్లు ఉండాలి:
దీని ప్రకారం, ఈ టిక్కెట్లను టికెట్ తనిఖీదారులకు చూపించాలని సూచిస్తున్నారు రైల్వే అధికారులు. అదేవిధంగా భారతీయ రైల్వేలలో టికెట్ మోసాన్ని నివారించడానికి యూటీఎస్ మొబైల్ యాప్, %ూుఎవీ%లు, టికెట్ కౌంటర్ల ద్వారా రిజర్వ్ చేయని రైలు టిక్కెట్ల ముద్రిత కాపీని తీసుకెళ్లడం తప్పనిసరి చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక యుగంలో భారతీయ రైల్వేల ఆదాయాన్ని కాపాడటానికి, టికెటింగ్ వ్యవస్థ సమగ్రతను కాపాడటానికి ఈ చర్య చాలా అవసరమని రైల్వే అధికారులు తెలిపారు.

## వ్యాపారం

### లాంగ్ డ్రైవ్‌లో నిద్ర వస్తుందా? రూ. 99 కడితే చాలు.. హైవేలో పక్కనే ఆపేసి ఇలా ఒక కునుకు తీయండి!






లాంగ్ డ్రైవ్ చేస్తున్న వాళ్లకి మధ్యలో పవర్ న్యాప్ తీసుకోవడం అనేది ఒక పెద్ద సమస్య. హైవేలో అక్కడక్కడ వచ్చే హొటల్స్ లో రూమ్స్ తీసుకోవాలంటే చాలా ఖరీదు. లేదా కారులోనే కాసేపు పడుకుందామంటే కాళ్లు చాపుకోలేము. అదే..: లాంగ్ డ్రైవ్ చేసే వాళ్ళకి మధ్యలో కులికిపాట్లు కామన్ ప్రాబ్లం. ఇవి చాలా డేంజర్ కూడా. నిద్ర సమస్య వల్ల సగం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం ఐదు నుంచి ఆరు గంటలు డ్రైవ్ చేస్తున్నప్పుడు కనీసం అరగంట అయిన గ్యాప్ ఇవ్వాలని నిపుణులు కూడా చెబుతుంటారు. అవసరమైతే ఓ అరగంట పవర్ మ్యాప్ తీసుకోవడం వల్ల ప్రమాదాల్ని 99 శాతం తగ్గించవచ్చు.
అయితే లాంగ్ డ్రైవ్ చేస్తున్న వాళ్లకి మధ్యలో పవర్ న్యాప్ తీసుకోవడం అనేది ఒక పెద్ద సమస్య. హైవేలో అక్కడక్కడ వచ్చే హొటల్స్ లో రూమ్స్ తీసుకోవాలంటే చాలా ఖరీదు. లేదా కారులోనే కాసేపు పడుకుందామంటే కాళ్లు చాపుకోలేము. అదే సీట్లో ఇరుక్క సర్దుకుని పడుకోవాల్సి వస్తుంది. దీంతో బాడీపెయిన్స్ ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది.వీటన్నిటికీ ఒక చిన్న ఐడియా తో చెక్ పెట్టారు పవర్ నాప్ డాట్ కామ్ అనే కంపెనీ. హైవేలో చిన్న చిన్న కంటైనర్లను ఏర్పాటు చేశారు. ఇందులో ఏసీ, మంచి బెడ్స్, కప్పుకోవడానికి దుప్పట్లు అన్నీ ఉంటాయి. getpowernap.com అనే వెబ్‌సైట్‌లో మీరు ఏ హైవే లో వెళ్తున్నారో ఎంటర్ చేస్తే దగ్గరలో ఉన్న పవర్ నాప్ కంటైనర్ మీకు చూపిస్తుంది. గంటసేపు మీరు ఈ కంటైనర్‌లో పడుకోవాలంటే కేవలం 99 రూపాయలు కడితే చాలు. ఆన్ లైన్ లో పేమెంట్ చేసిన వెంటనే మీకు పాస్ కోడ్ వస్తుంది. అది కంటైనర్ కున్న నెంబర్ లాకింగ్ లో ఎంటర్ చేస్తే డోర్ ఓపెన్ అవుతుంది. గంటపాటు మీరు హ్యాపీగా నిద్రపోవచ్చు.ఒక్క కంటైనర్‌లో ఆరుగురు నిద్రపోయే అవకాశం ఉంటుంది. మొత్తం కంటైనర్ గంట పాటు బుక్ చేసుకోవాలనుకుంటే కేవలం 399 చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పటికే విజయవాడ, వైజాగ్, చెన్నై ఇలాంటి లాంగెస్ట్ హైవేలో ఈ కంటైనర్లను ఏర్పాటు చేశారు. త్వరలో దేశవ్యాప్తంగా ఇలాంటివి ఏర్పాటు చేయనుంది కంపెనీ.

# ఆర్సీబీ టీంలో స్టార్ హీరో భారీ పెట్టుబడి..! ఏకంగా రూ. 350 కోట్లతో డీల్.. ఎవరో తెలుసా..?



బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ త్వరలో క్రికెట్ మైదానంలో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నారా? ఐపీఎల్ టీమ్ 'రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు' (=జదీ) లో ఆయన భారీ వాటా కొనుగోలు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కోట్లాది రూపాయల విలువైన ఈ "స్వేట్ ఈక్విటీ" ఒప్పందం ఇప్పుడు క్రీడా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.
అంటే కేవలం క్రికెట్ మాత్రమే కాదు, గ్లామర్, బిజినెస్ కలబోత. ఇప్పటికే షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా వంటి స్టార్స్ ఐపీఎల్ జట్లలో భాగస్వాములుగా ఉండగా, ఇప్పుడు ఆ జాబితాలోకి బాలీవుడ్ 'యానిమల్' రణబీర్ కపూర్ కూడా చేరబోతున్నట్లు సమాచారం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) ఫ్రాంచైజీలో రణబీర్ వాటా తీసుకోబోతున్నారనే వార్త సోషల్ మీడియాలో విపరీతంగా హల్చల్ చేస్తోంది.

ఏమిటీ 'స్వేట్ ఈక్విటీ' ఒప్పందం..?
తాజా నివేదికల ప్రకారం, ఈ డీల్ సుమారు రూ. 300 నుంచి రూ. 350 కోట్ల మధ్య ఉండవచ్చని అంచనా. అయితే ఇందులో ఒక ఆసక్తికరమైన అంశం ఉంది. రణబీర్ కపూర్ కేవలం నగదు రూపంలోనే కాకుండా, "స్వేట్ ఈక్విటీ" పద్ధతిలో వాటా పొందుతారని తెలుస్తోంది. అంటే.. రాబోయే పదేళ్ల పాటు రణబీర్ కపూర్ తన ఇమేజ్ రైట్స్ (×ఘుస్త్రవ =అస్త్రష్ట్రం), ప్రచార బాధ్యతలను ఆర్సీబీకి అప్పగిస్తారు. దీనికి ప్రతిఫలంగా అతనికి జట్టులో 8% వరకు వాటా లభించే అవకాశం ఉంది.నగదు, ప్రచారం కలయిక: వార్తల ప్రకారం, రణబీర్ రూ.300-350 కోట్ల నగదు పెట్టుబడితో 2% వాటాను, మిగిలిన 6% వాటాను తన బ్రాండ్ వాల్యూ ద్వారా (ప్రచార కర్తగా వ్యవహరించడం ద్వారా) పొందే అవకాశం ఉంది. దీనివల్ల ఆర్సీబీకి గ్లోబల్ స్థాయిలో మరింత క్రేజ్ వస్తుందని మేనేజ్మెంట్ భావిస్తోంది.
విరాట్ ఉ రణబీర్ జోడీ: విరాట్ కోహ్లీ, రణబీర్ కపూర్ మంచి స్నేహితులనే విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు రణబీర్ మేనేజ్మెంట్ బోర్డులోకి వస్తే, మైదానంలో విరాట్ ఆట.. బయట రణబీర్ ప్రచారం ఆర్సీబీకి తిరుగులేని బలాన్ని ఇస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటికే రణబీర్‌కు ఫుట్‌బాల్ జట్టు (ముంబై సిటీ ఎఫ్‌సీ) నిర్వహణలో అనుభవం ఉండటం ఈ డీల్‌కు అదనపు బలాన్ని చేకూరుస్తోంది.
మరోవైపు, ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ అయిన 'బ్లాక్‌రాక్' (దీశ్రీఘఎఎ=శీఎఎ) కూడా ఆర్సీబీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు వినికిడి. ఈ నేపథ్యంలో రణబీర్ వంటి పాపులర్ స్టార్ జట్టులో ఉండటం వల్ల బ్రాండ్ విలువ మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

## క్రీడలు

### రోహిత్‌కు వారే వెన్నుపోటు పొడిచారా ?? బాంబు పేల్చిన మాజీ ప్లేయర్




టీమ్ ఇండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించడం తాజాగా క్రికెట్ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలను భారత్‌కు అందించిన కెప్టెన్‌పై వేటు వేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ స్పందిస్తూ.. రోహిత్ కెప్టెన్సీ కోల్పోవడం వెనుక ఇద్దరు కీలక వ్యక్తుల పాత్ర ఉందని సంచలన ఆరోపణలు చేశాడు. ఈ నిర్ణయం వెనుక బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఉన్నారని ఆయన స్పష్టం చేశాడు. భారత క్రికెట్‌లో కెప్టెన్ల మార్పు ఎప్పుడూ చర్చనీయాంశమే. అయితే, రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించి, ఆ బాధ్యతలను యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించడంపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. అజిత్ అగార్కర్ సంచలన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడడు. కానీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాడి విషయంలో ఇంత పెద్ద సాహసం అతను ఒక్కడే చేయలేడు. దీని వెనుక ఖచ్చితంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలు ఉండి ఉంటాయి. వీరిద్దరూ కలిసే రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించారు అని మనోజ్ తివారి ఆరోపించాడు. ఐసీసీ టోర్నీల్లో జట్టును విజేతగా నిలిపిన కెప్టెన్‌ను ఇలా అర్ధాంతరంగా తొలగించడం రోహిత్‌ను అవమానించడమేనని తివారీ అభిప్రాయపడ్డాడు. "వరల్డ్ కప్ 2027 వరకు రోహిత్ శర్మ ఫిట్‌గా ఉంటాడో లేదో అని సెలక్టర్లు అనుమానించడం సరికాదు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన రికార్డు ఉన్న ఆటగాడి సామర్థ్యాన్ని శంకించడం పొరపాటు అన్నాడు. ప్రస్తుత భారత తుది జట్టు ఎంపికలో చాలా లోపాలు ఉన్నాయని తివారీ విమర్శించాడు. బౌలర్ల ఎంపిక, ఆటగాళ్ల మార్పుల విషయంలో అసమానతలు ఉండటం వల్ల తనకు వన్డే క్రికెట్ మీద ఆసక్తి తగ్గిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మను కేవలం బ్యాటర్‌గా పరిమితం చేసి, గిల్‌ను కెప్టెన్ చేయడం టీమ్ ఇండియా భవిష్యత్తుకు ఎంతవరకు మేలు చేస్తుందో కాలమే నిర్ణయించాలి. అయితే, సెలక్టర్ల ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో రోహిత్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మెగాఫోన్ పట్టే హీరోయిన్లు వీళ్లే!



సినీ పరిశ్రమ అంటే మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీ. 24 శాఖల్లోనూ 95 శాతం వాళ్లే ఉంటారు. హీరోల దగ్గర నుంచి లైట్ బోయ్ వరకూ అన్ని పరిశ్రమల్లోనూ శాతం వాళ్లదే ఎక్కువే. అందులోనూ దర్శకుల సంఖ్య చూసుకుంటే మరీ అధికంగా కనిపిస్తుంది. వాళ్లకు ధీటుగా మహిళలు అన్ని శాఖల్లోరాణించాలని ఎప్పటి కప్పుడు తెరపైకి వస్తూనే ఉంటుంది. ముఖ్యంగా పారితోషికం విషయంలో స్టార్ హీరోలకు ఎందులో తక్కు వంటూ సమాన హెూదా కోసం గొంతెత్తిన భామలెంతో మంది. కానీ అది జరుగుతుంతో లేదో? తెలియదు గానీ! తాజాగా భవిష్యత్ లేడీ డైరెక్టర్లను మాత్రం చూడటానికి ఛాన్స్ కనిపిస్తుంది.అందులోనూ సౌత్ నుంచి ఎక్కువగా మహిళా దర్శకులు తయారయ్యే అవకాశం ఉందనిపిస్తుంది. క్రియేటి వ్ రంగంలోనూ రాణిస్తామంటూ కొంత మంది భామలు ఎప్పటికప్పుడు చెబుతుంటారు. వాళ్లలో శ్రుతి హాసన్ ముందుంటుంది. అమ్మడు మల్టీ ట్యాలెంటెడ్. గాయని..ప్లేబ్యాక్ సింగర్ గా...వాయిస్ ఆర్టిస్ట్ గా సత్తా చాటింది. త్వరలో దర్శకురాలిగానూ మారుతానంటూ చెప్పిన సందర్భాలెన్నో. మెగా ఫోన్ పట్టి తండ్రి కమల్ హాసన్ తరహాలో వైవిధ్యమైన సినిమాలు చేస్తానని అంటోంది. శ్రుతి హాసన్ పై అక్కడి పరిశ్రమ సైతం అంతే నమ్మకంతో ఉంది. తమిళ్ లో లేడీ డైరెక్టర్లు పెద్దగా కనిపించరు. ఈ నేపథ్యంలో భవిష్యత్ కోలీవుడ్ ఆశాకిరణంలా శ్రు తి హాసన్ ని చెప్పొచ్చు. అలాగే అదే పరిశ్రమకి చెందిన నివేదా పేతురాజు కూడా దర్శకురాలిగా రాణించాలని ఇటీవల ఓ సందర్భంలో రివీల్ చేసింది. ఖాళీ సమయంలో కథలు కూడా రాస్తానని రివీల్ చేసింది. అయితే ఆ బాధ్యతలు తీసుకోవడానికి మరికొంత సమయం పడుతుందని అంటుంది. అలాగే జూనియర్ సౌందర్యగా నీరాజనాలు అందుకుంటోన్న నిత్యామీనన్ కూడా క్రియేటివ్ రంగంలో రాణించాలని ఎంతో ఆశపడుతుంది. సరైన టైమ్ చూసుకుని కెప్టెన్ కుర్చీ ఎక్కేస్తానని ఇటీవలే ఓ సందర్భంలో తెలిపింది. ఇక మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ కూడా దర్శకురాలిగా సత్తా చాటుతానంటోంది. నటిగా ప్రయాణానికి ఫుల్ స్టాప్ పెట్టిన తదుపరి దర్శకురాలిగా మారిపోతానంటుంది. అలాగే యువ సంచలనం ఫరియా అబ్దుల్లా కూడా మెగా ఫక్షన్ పట్టాలని చూస్తుంది. ప్రస్తుతానికి తనలో నటిని మాత్రమే చూస్తున్నారని....అంతర్గతంగా మంచి క్రియేటర్ దాగి ఉన్నాడు అన్న సంగతి ఏదో రోజు బయట పడుతుందని ధీమా వ్యక్తం చేసింది. మహిళలు ముందుకొస్తే మరిన్ని కొత్త కథలు రావడానికి అవకాశం ఉంది. భావోద్వేగాల్లో వైవిధ్యత..కొత్త తరహా పాత్రలు...లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు రావడానికి ఛాన్స్ ఉంది.

## కూతురికి పోటీగా
# కాజోల్ హాట్ ట్రీట్



బాలీవుడ్ కథానాయిక కాజోల్ దేవ్గణ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. తనదైన నటనతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఈ భామ చాలా కాలం పాటు బాలీవుడ్ సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతూ అనేక మంది సూపర్ స్టార్ల సరసన హీరోయిన్ గా నటిస్తూ తన క్రేజ్ అంతకంతకు పెంచుకుంటూ వెళ్ళింది. కెరీర్ మొదట్లోనే అజయ్ దేవగన్ తో ఒక సినిమా చేస్తున్నప్పుడు ఆయనతో ప్రేమలో పడటమే కాదు సుదీర్ఘకాలం డేటింగ్ కూడా చేసింది. చివరికి వీరిద్దరూ పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే అజయ్ దేవగన్ ఇప్పటికీ హీరో గా కొనసాగుతుంటే కాజోల్ మాత్రం హీరోయిన్ గా రిటైర్ అయి ఎలాంటి పాత్ర వచ్చిన వెనుకాడకుండా చేసుకుంటూ వెళుతోంది. అలాంటి కాజోల్ తాజాగా సోషల్ మీడియాలో ఒక ఫోటోషూట్ కి ఫోజులిచ్చారు. ఆ ఫోటోషూట్ లో ఆమె అందాలు అరబోస్తూ కనిపించింది. ఫుల్ బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో కనిపిస్తున్న ఆమె ఎద అందాలు అరబోస్తూ కనిపించింది. ఇక ఆమె తన కూతురు నైసా దేవగణ్ కు పోటీగా అందాలను ఆరబోస్తూ... కుర్రకారుకు హాట్ ట్రీట్ ఇస్తోంది.ఆమె షేర్ చేసిన ఫోటోల్లో క్లీవేజ్ షో తో పాటు... ఎద అందాలు.. మత్తెక్కించే చూపుతో ఆకట్టుకుంటోంది. ఇక ఆ ఫోటోలో ఆమె బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో ఎద అందాలు ఆరబోస్తూ కనిపించడంతో ఆమె అభిమానులు అందరూ రెచ్చిపోయి కామెంట్లు చేస్తున్నారు. అసలే సమ్మర్... ఇక ఆమె షేర్ చేసిన ఫొటోస్ కి నెటిజన్లకు ఇంకా చమటలు పట్టించేలా ఉన్నాయి. ఇంత వయసు వచ్చినా ఏ మాత్రం హాట్ నెస్ తగ్గలేదని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక ఈ హీరోయిన్ ఫోటోలను నెట్టింట తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఇద్దరు పిల్లల తల్లి అయినా బాలీవుడ్ ముద్దుగుమ్మ కాజోల్ అందాలు ఏ మాత్రం తగ్గలేదు . తన అందచందాలతో ఒకప్పుడు బాలీవుడ్ని ఓ ఊపు ఊపేసింది. తన కుమార్తె నైసా ను కూడా సినీ ఇండస్ట్రీకి పరిచయం చేసేందుకు రెడీ అవుతుంది.

# పవన్ ఫ్యాన్స్‌కు రేణు దేశాయ్ షాకింగ్ కౌంటర్



స్టార్ హీరోల అభిమానులు ఒక్కోసారి శృతి మించి ప్రవర్తిస్తూ ఉంటారు. సొంత కుటుంబంలో వారికి కూడా ఆగ్రహం తెప్పిస్తూ ఉంటారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయనని గెలిపించి ఎమ్మెల్యే చేయడంలో సక్సెస్ కాలేకపోయారు కాని ఇతర హీరోలకి ముఖ్యంగా మెగా హీరోలకి కూడా కోపం తెప్పించడంలో సక్సెస్ అవుతూ ఉంటారు.ఇదిలా ఉంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో రేణు దేశాయ్ ఎప్పుడో విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి పిల్లల సంరక్షణ బాధ్యత అంత రేణు దేశాయ్ చూసుకుంటున్నారు. విడాకులు అయిన తర్వాత రేణు దేశాయ్ ని కొంతకాలం వదిన అంటూ పవర్ స్టార్ అభిమానులు ఇబ్బంది పెట్టారు.అయితే దాని పై ఆమె ఓ సందర్భంగా సోషల్ మీడియాలో సీరియస్ కావడంతో అప్పటి నుంచి వదిన అని పిలవడం తగ్గించారు. అయితే అకిరాని రెగ్యులర్ గా జూనియర్ పవర్ స్టార్ అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులు కీర్తిస్తూ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటారు. ఇక తాజాగా అకిరా నందన్ బర్త్ డే సందర్భంగా రేణు దేశాయ్ కొడుకుతో ఉన్న ఫోటోలని ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసుకుంది. అయితే వీటి పై కొంత మంది నెటిజన్లు విచిత్రంగా కామెంట్స్ చేశారు. మేడమ్ ఒక్కసారైనా మా అకీరాని సరిగ్గా చూపించండి.మా అన్న కుమారుడిని చూడాలని మాకెంతో ఆశగా ఉంది" అని పవన్ అభిమాని కామెంట్ చేశారు. దీని పై రేణు దేశాయ్ సీరియస్ గా స్పందించింది. ఆ చాటింగ్ ని ఇన్స్టాగ్రామ్ స్టేటస్ లో పోస్ట్ చేసింది. అకిరా నా కొడుకు. మీరు ఒక తల్లికి పుట్టలేదా? మీరు పవన్ కళ్యాణ్ హార్డ్ కోర్ అభిమానులు అని నేను అర్థం చేసుకుంటా. కాని మాట్లాడే విధానం నేర్చుకోండి. నేను ప్రతి సారి ఈ విషయాన్ని వదిలేయాలని అనుకుంటా.. కాని మీరు నన్ను అవమానిస్తూనే ఉన్నారు.

# బులుగు చీరలోన హనీరోజ్ సిగ్గుల మొగ్గాయెను



బులుగు చీరలో సిగ్గులొలకబోస్తోంది. నునులేత పాల బుగ్గలు ఓ ముద్దిమ్మని కవ్విస్తున్నాయ్. కొంటెగా అలా ఓర చూపు చూస్తూ గుండెల్ని గిల్లేస్తోంది.. ఇంతకీ ఎవరీ నవయవ్వన జవ్వని? .. బాలకృష్ణ మాస్ ఫ్యాన్స్ కి పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు ఇది. హనీ ఈజ్ ది బెస్ట్ అని అనాలా.. హనీ రోజ్ అని పిలవాలా మీరే నిర్ణయించండి. ఈ మల్లూ బ్యూటీ ఏ ముహూర్తాన మాస్ హీరో బాలకృష్ణ సరసన నటించిందో కానీ క్రేజ్ అమాంతం స్కైని టచ్ చేసింది. ప్రస్తుతం హనీ మూడ్ లో యావత్ ప్రపంచం ఊగిసలాడుతోంది. వీరసింహారెడ్డి రిలీజ్ తర్వాత ఒక్కసారిగా ఈ బ్యూటీ పేరు లైమ్ లైట్ లోకి వచ్చింది. అంతకుముందు తెలుగులో నటించినా కానీ ఈ అమ్మడికి ఏమంత క్రేజ్ రాలేదు. కానీ ఇటీవల తనకు దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా వెలిగిపోతోంది. ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో షాపుల ఓపెనింగలు రిబ్బను కటింగులు అంటూ బాగానే సైడ్ ఇన్ కం ఆర్జిస్తోంది. ఇటీవల ఓ షాప్ ఓపెనింగుకి వెళ్లిన హనీరోజ్ ని భారీ మాస్ ఫ్యాన్స్ రౌండప్ చేసిన సంగతి తెలిసిందే. దీనిని బట్టి తనకు ఎలాంటి క్రేజ్ ఉందో అర్థం చేసుకోవాలి. ప్రస్తుతం హనీరోజ్ నెక్ట్స్ ఏంటి? అంటూ అంతా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. కానీ ఇంతవరకూ తన నుంచి ఘనమైన ప్రకటన ఒక్కటీ రాలేదు. కానీ వరుసగా స్క్రిప్టులు వినే పనిలో హనీ బిజీగా ఉందని మాత్రం తెలిసింది. ఇటీవలి కాలంలో సీనియర్ హీరోలకు కథానాయికల కొరత ఉంది. దీనిని ఈ భామ ఎలా ఎన్ క్యాష్ (సద్వినియోగం) చేసుకుంటుందో వేచి చూడాలి. ప్రస్తుతానికి ఒక్కో షాప్ ఓపెనింగుకు 8లక్షల నుంచి 10లక్షలు కోట్ చేస్తూ నాలుగు చేతులా ఆర్జిస్తోందని సమాచారం. అలాగే హనీరోజ్ బ్లూ శారీలో హెుయలొలికించిన తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. 2005లో మలయాళంలో విడుదలైన బాయ్ ఫ్రెండ్ చిత్రంతో మాలీవుడ్ లో అడుగుపెట్టిన ఈ బ్యూటీ కన్నడ- తమిళ- తెలుగు సినిమాల్లో నటించింది. హనీ రోజ్ తెలుగులో తొలిసారి ఆలయం- ఈ వర్షం సాక్షిగా సినిమాల్లో నటించింది. నందమూరి బాలకృష్ణ హీరోగా వీర సింహా రెడ్డి (107వ సినిమా)తో హీరోయిన్ గా బిగ్ బ్రేక్ అందుకుంది.



# హీరోయిన్ కూతురిని బలవంతంగా ముద్దాడిందెవరు?

హీరోయిన్ గారాల కుమార్తెను కళ్ల ముందే బలవంతంగా ముద్దాడారు. తన అనుమతి లేకుండా చేతుల్లోకి ఎత్తుకోవడమే గాక ఘాడంగా పదే పదే చుంభించారు. కుమార్తె పెదవులకు నోటికి దగ్గరలో తడి కూడా ఆరలేదు. ఇంతకీ బలవంతపు ముద్దులాడిన వ్యక్తి ఎవరు? దీనిపై సదరు హీరోయిన్ రియాక్షన్ ఎలా ఉంది? అనేది తెలియాలంటే మ్యాటర్ లోకి డీప్ గా వెళ్లాలి.ఈ వారం తన విషయంలో జరిగిన రెండు భయంకరమైన సంఘటనల గురించి అందాల హీరోయిన్ ప్రీతి జింటా స్వయంగా మీడియాకు వెల్లడించింది. ఓ మహిళ తన కూతురిని పెదవులపై ముద్దు పెట్టుకోమని బలవంతం చేసిందని.. ఓ స్పెషల్ డిజేబుల్డ్ వ్యక్తి తన కారును వెంబడించి దురుసుగా ప్రవర్తించాడని ప్రీతి జింతా చెప్పింది. తనను కదిలించిన ఆ రెండు సంఘటనల గురించి ప్రీతీ జింటా భయపడుతూ మాట్లాడింది. ప్రీతి శనివారం ఇన్ స్టాగ్రామ్ లో ఆ రెండు ఘటనల గురించి వివరాలు తెలిపింది. ఎవరో అన్ నోన్ మహిళ తన కుమార్తె గియాను లిప్ లాక్ (తడి పెదవులతో ముద్దు) వేసింది! అని చెప్పింది. అలాగే తాను కారులో బయలుదేరడానికి ప్రయత్నించినప్పుడు ఒక వికలాంగుడు ఆపడానికి ప్రయత్నిస్తున్న వీడియోను కూడా సొట్టబుగ్గల ప్రీతి జింతా పోస్ట్ చేసింది. ప్రీతి తన కారులో కూర్చుని డోర్ మూసేయడానికి ప్రయత్నిస్తుండగా ఎవరో ప్లీజ్ అంటూనే ఉన్నారు. దానికి ప్రీతి ఎంతో మర్యాదపూర్వకంగా క్షమించండి. నేను ఫ్లైట్ ని క్యాచ్ చేయాలి అని కార్ లో బయల్దేరిపోయింది. కారు వెళుతుండగా వీల్ ఛైర్ లో ఉన్న వ్యక్తి డబ్బు అడుగుతూనే ఉన్నాడు. కారు అక్కడి నుంచి వెళుతున్న క్రమంలో ఆ వ్యక్తి డోర్ పై తట్టాడు. వారిపై అరుస్తూ వాహనాన్ని కూడా అనుసరించాడు.



ఒకే వారంలో రెండు చేదు అనుభవాలు తనను కలతకు గురి చేసాయి. ఆ రెండు సంఘటనలు నన్ను కొంచెం కదిలించాయి. ఒకటి.. నా కుమార్తె గియా గురించి- అక్కడ ఒక మహిళ తన ఫోటో తీయడానికి ప్రయత్నించింది. ఆమెను దూరంగా వెళ్లవద్దని మేము మర్యాదపూర్వకంగా కోరినా కూడా అకస్మాత్తుగా నా కుమార్తెను చేతుల్లోకి లాక్కుంది. నా కూతురు చేతులపైనా.. పెదవుల అంచున పెద్ద తడి ముద్దు పెట్టి.. ఎంత అందమైన బిడ్డ అని చెప్పి అక్కడి నుంచి పారిపోయింది. ఈ మహిళ ఒక ఖరీదైన భవనంలో నివసిస్తుంది. నా పిల్లలు ఆడుకునే తోటలో ఉంది. నేను సెలబ్రిటీని కాకపోతే.. నేను బహుశా చెడుగా స్పందించలేను కానీ నేను సీన్ చేయకూడదనుకోవడంతో కూల్ గా ఉన్నాను! అని ప్రీతి తెలిపింది. రెండో ఘటన ను అయితే ఈ వీడియోలో మీరే చూడవచ్చు. నేను విమానం కోసం వేగంగా వెళ్లాలి. ఆ వికలాంగుడు నన్ను ఆపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. సంవత్సరాలుగా అతను డబ్బు కోసం నన్ను వేధించాడు. నేను వీలున్నప్పుడు నేను అతనికి డబ్బు ఇచ్చాను. ఈసారికి అతను డబ్బు అడిగిన సమయంలో నేను ఈ రోజుకి క్షమించండి నా దగ్గర నగదు లేదు. కేవలం క్రెడిట్ కార్డ్ ఉంది అని చెప్పాను. నాతో ఉన్న మహిళ తన పర్సులోంచి అతనికి కొంత డబ్బును తీసి ఇచ్చింది. అది సరిపోకపోవడంతో అతను దానిని తిరిగి ఆమె పైకే విసిరి దూకుడుగా మీదికొచ్చే ప్రయత్నం చేసాడు. అతను కొంత కాలంగా మమ్మల్ని అనుసరించడమే గాక.. ఇప్పుడు మరింత దురుసుగా దూకుడు పెంచాడు! అని ప్రీతి తెలిపింది. ఇలాంటివి చిత్రీకరించే కెమెరామెన్లు మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రీతి ఈ సందర్భంగా కోరారు. మమ్మల్ని ఫోటోలు వీడియోలు - సౌండ్ బైట్ ల కోసం అడిగే ఫోటోగ్రాఫర్ లు కూడా తమాషాగా సినిమాలా చూడటానికి నవ్వడానికి బదులుగా భవిష్యత్తులో సహాయం చేయడానికి దయ- మానవత్వం- పరిపక్వత కలిగి ఉంటారని నేను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను.. అంటూ చివర్లో ఫోటోగ్రాఫర్లపైనా పంచ్ విసిరింది సొట్టబుగ్గల ప్రీతి. మహేష్ కథానాయకుడిగా పరిచయమైన రాజకుమారుడు చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన ప్రీతి జింతా విక్టరీ వెంకటేష్ సరసన నటించిన సంగతి తెలిసిందే. కానీ తెలుగులో ఎక్కువ సినిమాలు చేయని ఈ బ్యూటీ హిందీలో పలు బ్లాక్ బస్టర్లలో నటించింది. ఇటీవల తన విదేశీ భర్తతో సంసార సరిగమల్లో మునిగి తేలుతోంది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.